

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 4 ఆగస్టు 2024 12 పేజీలు


# సమస్యల వలయంలో డబుల్ ఇండ్లు

- నిర్మించని మురుగు కాల్వ - ఖాళీ గదులతో పైప్ లైన్ వే
- లీక్ అవుతున్న లెట్రిన్ సంపు - సరిపోనీ తాగునీరు



**సూర్య, ఎల్లారెడ్డిపేట**

గత మూడేళ్ల క్రితం పేదల కోసం రూ. లక్షల విలువ చేసే డబల్ బెడ్ రూం ఇండ్లను జాగా సేకరించి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వగా నేడు మెయింటెన్స్ ను పట్టించుకోకవడంతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని 9వ బ్లాకును ఆనుకొని మురుగు నీరు ప్రవహిస్తుండటం అది ప్రాంతమంతా విస్తరించి దోమల బెడద తీవ్రమయ్యింది. దీంతో రోగాల బారిన పడి పేదలు హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ రూ. వేలకు, వేలు ఖర్చు పెట్టుకునే పరిస్థితి వచ్చింది. సుమారు 20 ఇండ్లు అనర్హులకు రావడంతో ఇప్పటివరకు అందులోకి రాకపోవడం, సదరు గదులు తాళాలు వేసి బయట అద్దెకు ఉండటం తో పై బ్లాకుల్లోని కొన్ని అంతస్తులోని కింది గదుల్లో ఉన్న వారికి పైప్ లైన్ లీక్ అయినప్పుడు ఇబ్బందులెదురవుతున్నాయి. పైప్ లైన్స్‌ను కోతులు పలుమార్లు ధ్వంసం చేస్తుండటం సదరు పైపులను మరమ్మత్తులు చేయించేందుకు ఒకరిపై భారమవుతున్నదని తెలిసి మరమ్మత్తులు చేయించుకో లేకపోతు న్నారు. దీంతో పైప్ లైన్ లీకేజీ పెరిగి గదుల్లో తేమ పెరిగి దోమల బెడద ఎక్కువవుతున్నదని ఆవేదనగా తెలిపారు. డబుల్ బెడ్ రూంల కోసం నిర్మించిన లెట్రిన్ సంపు పూర్తిగా నిండిపోవడం అది లీక్ అవ్వడంతో దుర్వాసనతో 9 నుంచి 14వ బ్లాక్ వరకు నివసి స్తున్న కాలనీవాసులు ఇబ్బందులెదుర్కొంటున్నారు. మురుగు నీరు విస్తరించకుండా మరో కాలువ నిర్మించాలని, సంపు లీకవుతున్న విషయంపై పలుమార్లు అధికారులకు చెప్పినప్పటికీ సమస్య పరిష్కరించడం లేదని అన్నారు. 14వ బ్లాకులకు 56 ట్యాంకులను ఏర్పాటు చేయగా నీళ్లు నింపే టప్పుడు అన్ని ఒకేసారి నింపే వ్యవస్థ లేకపోవడం కూడా సమస్యగా మారింది. కొన్ని ట్యాంకులు పూర్తిగా నిండి పొంగిపొ ర్లుతుండటం, మరికొన్ని నిండకపోవడం వెంటనే భగీరథ నీళ్లను నిలిపివేయడంతో అన్ని బ్లాకులకు సరిపో యేటన్ని నీళ్లు రాక బయట నుంచి తీసుకొచ్చే పరిస్థితి ఎదురవుతున్న దని అన్నారు. వెంటనే మురుగు కాల్వను నిర్మించి సంపు ను కాళీ చేసేందుకు సాయంచే యాలని కాలనీవాసులు వేడుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న గదులను అర్హులైన పేదలకిచ్చి మెయిం టెనెన్స్ సవ్యంగా జరిగేలా సహకరించాలని అధికారులను కోరారు.



## సింగరేణి సంస్థలో భారీగా ......
# అధికారుల బదిలీలు

- మైనింగ్ అధికారుల బదిలీ ఆగింది ఎందుకు?

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో భారీగా అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నెల 01 వ తేదీ న సూర్య దినపత్రిక లో సింగరేణిలో అధికారుల పదోన్నతులు కలిపిస్తారు...పోస్టింగ్ ఇవ్వరు! అని ప్రచురితమైన కథనానికి యాజమాన్యం స్పందించింది. దీంతో భారీగా అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈఅండ్ఏం విభాగంలో పనిచేస్తున్న ఏజీఎంలు ఏపిఎ ఏరియా ఇంజనీర్ బి.సీతారామమ్ ను జీఎం(ట్రాన్స్ పోర్ట్) గా, హైదరాబాద్ సింగరేణి భవన్ లో పనిచేస్తున్న ఎన్.వి.రాజశేఖర రావు ని ఎస్టీపిపి జీఎం గా, మందమర్రి ఏరియా ఇంజనీర్ గా పని చేస్తున్న జోస్యుల నాగరాజు ను విజయవాడ ఆమ్మెల్ కు, ఎస్టేట్స్ విభాగంలో పనిచేస్తున్న డిజిఎం భూపా లపల్లి లో పని చేస్తున్న ఆర్.కు మార స్వామి ని ఆర్జీ-1 డివిజన్ ఎస్టేట్ విభాగం కు, శ్రీరాంపూర్ డివిజన్ లో పనిచేస్తున్న కే.స్వప్న ను మంద మర్రి ఎస్టేట్స్ విభాగం కు, ఫారెస్ట్ విభాగంలో పనిచేస్తున్న డిజిఎంలు ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న బానోత్ కర్ణ నాయక్‌ని (మిగతా 2లో)


సింగరేణిలో అధికారుల పదోన్నతులు కలిపిస్తారు...
పోస్టింగ్ ఇవ్వరు! 2వ
సూర్య, సెంటినరీ కాలనీ

# ఏసీబీ వలలో కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్

- తాహసిల్దార్ తో పాటు డ్రైవర్, ప్రైవేట్ అసిస్టెంట్
- రూ 10 వేలు లంచం తీసుకుంటూ పట్టివేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





### కొంతమంది అధికారులపై ఏసీబీ ఆరా...!?

- గతంలో [illegible] పట్టుబడిన వైనం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా శాఖల్లో పని చేసే కొంతమంది అధికారుల పనితీరుపై ఏసీబీ ఆఫీసర్లు ఆరాతీస్తున్నట్లు తెలిసింది. వారు విధులు చేసే సమయంలో ఎలా ఉంటున్నారు,ఏం చేస్తున్నారు అన్న కోణంలో సమాచారం షుష్పంగా సేకరిస్తున్నట్లు మండల ప్రజలు చర్చించు కుంటున్నారు. ఏసీబీ అధికారులు డీటెయిల్స్ సేకరిస్తున్నారన్న సమాచారం తెలియడంతో కొంతమంది ఆఫీసర్ల వెన్నులో వణుకు పుడుతుంది. గతంలో మండలంలో ఏసీబీ అధికారులకు పలువురు అధికారులు పట్టుబడిన విషయం తెలిసిందే.

పహాని నకల్ కోసం రైతు వద్ద నుంచి రూ 10 వేలు లంచం తీసుకుంటున్న తహసిల్దార్ ను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్న సంఘటన పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం తాహసిల్దార్ కార్యాలయంలో శనివారంచోటుచేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ మండల తహసీల్దార్ జాహెద్ పాషా ఏసీబీకి పట్టుబడ్డారు. రూ 10 వేలు తాహసిల్దార్ డ్రైవర్, తన ప్రైవేట్ అసిస్టెంట్ ద్వారా తహసీల్దార్ జాహెద్ పాషా లంచం తీసుకుంటుండగా (మిగతా 2లో)

## ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై
# ఆగస్టు 23 వరకు అభిప్రాయాలను సేకరించాలి

- సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్
- పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న నూతన ఆర్వో ఆర్ చట్టం ముసాయిదా బిల్లు పై అభిప్రాయాలను ఆగస్టు 23 వరకు సమర్పిం చాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం ఆర్వోఆర్ చట్టం, పెండింగ్ భూసమ్యల అంశాలపై సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లతో సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరి ష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా వివరాలను అడిగి తెలుసు కున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని పేర్కొన్నారు.సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును రూపొం దించి ప్రజలకు అందుబా టులో పెట్టిందని అన్నారు.నూతన చట్టం ముసాయిదా క్రింద సెక్షన్ 4 ప్రకారం క్రొత్త ఆర్వోఆర్ రికార్డ్ రూపకల్పన, అందుబాటులో ఉన్న రికార్డ్ సవరణకు అవకాశం ఉందని, గత చట్టం కింద నిలిచి పోయిన సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి సెక్షన్ 6 వెసులుబాటు కల్పించిందని, సిసి ఎల్ఏ వెబ్ సైట్ నందు ముసాయిదా బిల్లు అందుబాటు లో ఉందని అన్నారు. ఆర్వోఆర్ ముసాయిదా బిల్లు పై ప్రజలు తమ సలహాలు సందేహాలు, అభిప్రాయాలను సిసిఎల్ఏ వెబ్ సైట్ www.ccla.telangana.gov.in ద్వారా లేదా ror-rev@telangana.gov.in మెయిల్ (మిగతా 2లో)



# ఏసీబీ వలలో కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్

**(మొదటి పేజి తరువాయి)**

ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసిబి ఏ సి పి వివి రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం ఓదెల మండలం కొమిరే గ్రామానికి చెందిన రైతు కాడాం తిరుపతి ,తండ్రి మల్లయ్య ప్రస్తుతం మంచిర్యాల జిల్లా మంద మర్రిలో నివాసం ఉంటున్నాడు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ల గ్రామ శివారులోని సర్వే నెంబర్ 645 లో 0.28 గుంటల భూమి ఉండగా భూమి పట్టా కొరకు తహసీల్దార్ జాహేద్ పాషా ను పలు మార్లు కలవగా భూమి పట్టా చేయడానికి ముందుగా రూ 50 వేలు డిమాండ్ చేశాడు.దాంతో మూడు విడతల్లో 15 వేలు, 20 వేలు,15 వేలు చొప్పున రైతు ముట్టజెప్పాడు. అయినా కూడా భూమి పట్టా కాకపోవడంతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రజా వాణి లో రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నాడు.దీంతో భూమి ధరణిలో ఆన్లైన్ లో పేరు నమోదు అయ్యి పట్టా పాస్ పుస్తకం వచ్చింది. బ్యాంకు లోన్ కోసం పహాని నకల్



కావాలని రైతు తాహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించగా మరో రూ 10 వేలు ఇస్తేనే భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్ని ఇస్తామని తాహసిల్దార్ చెప్పడంతో విసుకు చెందిన రైతు తిరుపతి గత రెండు రోజుల క్రితం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రైతు ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు తాహసిల్దార్ కార్యాలయంపై నిఘా పెట్టి శనివారం పక్కా సమాచారంతో తహసీల్దార్ జాహెద్ పాషాను, తాహసిల్దార్ డ్రైవర్ అంజద్ పాషా, తాహసిల్దార్ అసిస్టెంట్ దాసరి ధర్మేందర్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కార్యాలయంలో పంచనామ నిర్వహించి నిందితులను ఏసిబి కోర్టులో హాజరు పరచనున్నట్లు కరీంనగర్ ఏసిబి డిఎస్పి రమణమూర్తి తెలిపారు. ఈ దాడుల్లో సీఐ కృష్ణ కుమార్, కానిస్టేబుల్ శివ, ఏసీబీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

**- గతంలో పట్టుబడిన పలువురు అధికారులు.**

కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు గతంలో ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టుబడిన విషయం తెలిసిందే. అందులో మండల వ్యవ సాయ అధికారి తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, ధరణి ఆపరేటర్, తదితరులు ఉన్నారు.

**- మూడు నెలల క్రితమే సూర్య "కథనం"**

గత మూడు నెలల క్రితమే సూర్య దినపత్రికలో మండలంలో పనిచేస్తున్న కొందరు అధికారులపై ఏసీబీ అధికారులు ఆరా తీసినట్లు కథనం ప్రచురించడం జరిగింది. వారు విధులు చేసే సమయంలో ఎలా ఉంటున్నారు, ఏం చేస్తున్నారు అన్న కోణంలో సమాచారాన్ని క్లుప్తంగా సేకరిస్తున్నట్లు మండల ప్రజలు చర్చించుకుం టున్న విషయాన్ని ప్రచురితం చేసింది.

# సింగరేణి సంస్థలో భారీగా అధికారుల బదిలీలు

**(మొదటి పేజి తరువాయి)**

మందమర్రి డివిజన్ కి, కొత్తగూడెం లో పనిచేస్తున్న ఏబి హరి నారాయణ ను ఆర్జీ-1 డివిజన్ కు, మేనేజర్ లు ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న ఆర్ బి డేవిడ్ అభిలాష్ ను కార్పొరేట్ కు, ఎస్టీపిపి లో పనిచేస్తున్న బి.చంద్రమణి ని శ్రీరాంపూర్ కి, మందమర్రి లో పనిచేస్తున్న ఆర్.వి.రమణ రెడ్డి ని కొత్తగూడెం కు, ఫారెస్ట్ ఆఫీసర్ లు కార్పొరేట్ లో పని చేస్తున్న బోడెంపూడి కళ్యాణ్ ని ఆర్జీ-3 డివిజన్ కి, బెల్లంపల్లి లో పనిచేస్తున్న ఆర్.నవీన్ కుమార్ ను ఆర్జీ-2 డివిజన్ కు,సర్వే విభాగంలో పనిచేస్తున్న డివైఎస్ఎస్ఓ లు మందమర్రి డివిజన్ కాసిపేట మైన్ లో పనిచేస్తున్న గుబ్బల వెంకటేశ్వరరావు ని మందమర్రి ఏరియా సర్వే ఆఫీసర్ గా, ఆర్జీ-2 డివిజన్ లో పనిచేస్తున్న అయ్యగారి కోటేశ్వర్ రావు ని భూపాలపల్లి డివిజన్ కి , మెడికల్ విభాగంలో పనిచేస్తున్న మందమర్రి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న డా.మాదిరాజు ఉష కార్పొరేట్ మెయిన్ హాస్పిటల్ కి, ఎక్స్ప్లోరేషన్ విభాగంలో పనిచేస్తున్న సూపరిండెంట్ జీఓలోజిస్ట్ శ్రీరాంపూర్ లో పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస్ ను కార్పొరేట్ కి, డివై సూపరిండెంట్ జీఓలోజిస్ట్ లు కార్పొరేట్ లో పనిచేస్తున్న ఏ.పెద్దరాజు ను ఆర్జీ-1 డివిజన్ కు, ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కు, సీనియర్ జీఓలోజిస్ట్ లు కార్పొరేట్ లో పనిచేస్తున్న ఏ.హరి ప్రసాద్ ను కార్పొరేట్ ఎక్స్ప్లోరేషన్ కి, కార్పొరేట్ లో పనిచేస్తున్న కే.వి.రాజేశ్వర్ ని ఆర్జీ-1 డివిజన్ కి, ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న బి.వెంకన్న ను కార్పొరేట్ కి, కార్పొరేట్ లో పనిచేస్తున్న ఆర్.రమేష్ ను ఆర్జీ-1 డివిజన్ కు, ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న సుమన్ వైనాల ను కార్పొరేట్ కి, పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న ఎజిఎం ఆర్జీ-1 డివిజన్ లో పనిచేస్తున్న చంద లక్ష్మీనారాయణ ను కార్పొరేట్ కి, డిజిఎంలు కార్పొరేట్ లో పనిచేస్తున్న విలాస్ శ్రీనివాస్ పోతేదార్ ను కొత్తగూడెం సూపర్ బజార్ ఎండి గా, భూపాలపల్లి లో పనిచేస్తున్న అజ్మీర తుకారాం ను ఎస్టీపిపి కి, పర్సనల్ మేనేజర్ లు ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న ముప్పిడి రవీందర్ రెడ్డి ని ఆర్జీ-1 డివిజన్ కు, ఆర్జీ-3 డివిజన్ లో పనిచేస్తున్న కావూరి మారుతీ ని భూపాలపల్లి డివిజన్ కు, ఏడుగురు డివైపిఏంలను, ఏడుగురు సీనియర్ పీవోలను, ఎఫ్అండ్ఏ విభాగంలో పనిచేస్తున్న డిజిఎం బెల్లంపల్లి ఏరియా లో పనిచేస్తున్న జి.వి.రామారావు ని నైని ఏరియా కు, ఫైనాన్స్ మేనేజర్ లు కార్పొరేట్ లో పనిచేస్తున్న ఎస్.మోహన్ రెడ్డి ని కార్పొరేట్(ఎంపీ) కి, కార్పొరేట్(ఎంపీ) లో పనిచేస్తున్న ఏం.రవి కుమార్ ను బెల్లంపల్లి ఏరియా కు, ఏడుగురు డివై ఎఫ్ఏంలు, నలుగురు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ లు, ఇద్దరు అకౌంట్స్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ లను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధానంపై ప్రభుత్వం సంబంధిత అధికారులతో సమీక్షించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులే ఒషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్ధవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది



లేకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫీల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్క్రూటీనీ కోసం పంపామని పేర్కొన్నారు.ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ ,నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఆర్వోఆర్ ముసాయిదా బిల్లుపై ఆగస్టు 23 వరకు అభిప్రాయాలను సేకరించాలి

**(మొదటి పేజి తరువాయి)**

ద్వారా గాని లేదా కార్యాలయమునకు దరఖాస్తు ద్వారా గాని ఆగస్టు 23 లోగా తెలియజేయడానికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు నూతన ఆర్వోఆర్ చట్టం ముసాయిదా బిల్లును పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందజేయాలని సీసీఎల్ఏ కమిషనర్ సూచించారు. ప్రజల నుండి వచ్చిన సూచనలు సలహాలు మేరకు కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ తెలిపారు.నూతన ఆర్వోఆర్ చట్టం అమలులోకి వచ్చే లోపు పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని, మరో 3 వారాల వ్యవధిలో పూర్తి స్థాయిలో ధరణి దరఖాస్తులు పరిష్కారమయ్యే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ధరణి ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా తగిన కారణాలను తెలియజేయాలని అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు, తహాసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పట్టు నూలు అంశంపై క్షేత్ర పర్యటన

**సూర్య కొత్తపల్లి**



అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో పాఠశా లలో 7వ తరగతి విద్యార్థులు పట్టు నూలు అనే పాఠ్యాంశాన్ని ప్రత్యక్ష అనుభవం ద్వారా నేర్చుకున్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులు కొత్తపల్లి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు వస్త్ర తయారీ విధానం, ముడి సరుకు రంగుల అద్దకం, మరమగ్గాల గురించి తెలుసు కున్నారు. చేనేత కార్మికుల కష్ట నష్టాలను గురించి విద్యార్థులు తెలుసు కోవడం జరిగింది. వస్త్రం ఉత్పత్తి జరిగిన కొనుగోలు లేకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాక, ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికుల



మాటల్లో విద్యార్థులు తెలుసుకున్నారు .ఇటువంటి క్షేత్ర పర్యటనలద్వార మేము స్వయంగా వీక్షించి తెలుసు కోవడం చాలా ఆనందకరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డికి క్షేత్ర పర్యటనలో పాల్గొన్న 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను బీఆర్ఎస్ పట్టించుకోలేదు

**- ఇచ్చిన మాట ప్రకారమే జాబ్ క్యాలెండర్ విడుదల**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పదేళ్ల పరిపాలన కాలంలో బిఆర్ఎస్ నిరుద్యోగు లను పట్టించుకున్న పాపాన పోలేదని, ఉద్యోగాలు అసలు భర్తీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శనివారం ఒక ప్రకటనలో ఆరో పించారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వ ం జాబ్ క్యాలెండర్ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విడుదల చేసిందని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చిల్లరగా మాట్లాడడం తగదని, వారి అవివేకానికి నిదర్శనమని మండిప డ్డారు.మీ హాయంలో ఒక్క ఉద్యోగము భర్తీ చేయలేధని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా జాబ్ క్యాలెండర్ ని విడుదల చేసిందనీ, ఉద్యోగాలు భర్తీ చేయడం అసలు మీకు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు న్యాయం చేయడం మీకు నచ్చదా అని మండిపడ్డారు. మీ హాయంలో నిరుద్యోగులను పట్టించుకోలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే ఇష్టానుసారంగా మాట్లాడడం పద్ధతిగా లేదని హితవు పలికారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే32,410 మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించిందని పేర్కొన్నారు. మరో 13505 ఉద్యోగాల నియామకం చివరి దశలో ఉందని తెలిపారు.ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ ఏ ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారని విషయాన్ని జాబ్ క్యాలెండర్లో పొందుపరిచిందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలంలో రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుందరగిరి గ్రామానికి చెందిన డాక్టర్ శ్రీ మూర్తి రమేష్ గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఇందుర్తి గ్రామంలో పర్యటించిన మంత్రి ద్విచక్ర





వాహనంపై పలు వీధులలో తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అరకాల పల్లె గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఇటీవల మృతిచెందగా స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని మృతుడి కుమారుడికి ఉద్యోగం ఇప్పించి, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం చిన్న ముల్కనూర్ గ్రామానికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో వరి నాట్లు వేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ముచ్చటించారు. రైతు రుణమాఫీ గురించి అడిగి తెలుసుకుని రుణమాఫీ కానీ రైతులు మండలంలోని వ్యవసాయ అధికారిని సంప్రదించి వివరాలు అందజేయాలని తెలిపారు. గ్రామాలలో ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గికురు రవీందర్, వరుకోలు మాజీ ఎంపీటీసీ నిరమల జయరాజు, నాయకులు చిటిమల రవి, దాసరి ప్రవీణ్ కుమార్, చిట్యాల బాల్ రెడ్డి, రాము రెడ్డి, రాజీ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య, చింతపుల నరేందర్, డాక్టర్ రాజేందర్, అందే సురేష్, సాంబమూర్తి, బాబు మియా, పరశురాములు, కున సంతోష్, చంద్రయ్య, లక్మన్, సాయన్న వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భవతులకు అవగాహన

**సూర్య రుద్రంగి**



తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముర్రపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం అందుతుందన్నారు. బిడ్డపుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టాలన్నారు. ముర్రపాలలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. చిన్నారులకు 2 సంవత్సరాల లోపు మెదడు అభివృద్ధి చెందుతుందని, తల్లిపాలు ఇవ్వకపోతే మెదడులో డెవలప్మెంట్ తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే పట్టాలని, 6 నెలల తరువాత అదనంగా ఆహారం అందించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాందాస్, అంగన్వాడీ ఉపాధ్యాయులు జ్యోతి, మంజుల, సరిత, అనసూయ, కవిత, శారద, సువర్ణ, నిర్మల, అంజలి, రజిత, ఆశాకార్యకర్త శశికలలతో పాటు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక సెక్టార్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని వీణవంక సెక్టర్ పరిధిలోని వీణవంక, అంకూస్ పల్లి, లస్మక్క పల్లి, రెడ్డిపల్లి అంగన్ వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను అంగన్ వాడి టీచర్లు, తల్లులను సమావేశ పరిచి ఘనంగా జరుపుకున్నారు. తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వ తేదీ వరకు ప్రతి సంవత్సరం జరుగుతుండగా, ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్ వాడి కేంద్రాలలో తల్లులతో సమావేశపరిచి, ముర్రుపాల ప్రాముఖ్యతను అంగన్ వాడి టీచర్లు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే తల్లి రొమ్ము నుండి స్రవించే ద్రవాన్ని ముర్రు పాలు అంటారని, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాలలో కే విటమిన్ పుష్కలంగా లభిస్తుందని అన్నారు. ప్రోటీన్లు మెదడు అభివృద్ధి చెందడంతో చురుకుగా ఉంటారని, చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాల తో అన్ని అవసరాలు తీరుతాయని అన్నారు. తల్లిపాలు పెరుగుదల లోపం లేకుండా కాపాడతాయని, తల్లిపాల ద్వారా రక్తహీనత బిడ్డకు రాదని, క్యాల్షియం, ఇనుము తల్లిపాల ద్వారా బిడ్డకు అందుతుందని, తల్లిపాలతో చిన్నారులు ఆరోగ్యవంతులవుతారని, ప్రతి తల్లి పాలు ఇవ్వడం ద్వారా తన అందాన్ని కోల్పోదని, బిడ్డ ఆరోగ్య భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పాలు ఇవ్వాలని, పుట్టిన బిడ్డకు పాలిచ్చేటప్పుడు తల్లి ఏ విధంగా ఉండాలో సూచనలు, సలహాలు, సందేహాలపై సమాధానాలు తెలుపుతూ గర్భిణీలకు, తల్లులకు వివరించారు. ఈ తల్లిపాల వారోత్సవాలలో అంగన్ వాడి టీచర్లు, ఆశాలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆమె ఆలోచన పది మందికి ఆదర్శం

**సూర్య, హుజురాబాద్**



ఆమెకు చూపు లేకపోయినా ఇతరుల ప్రగతికి చేయూత అందివ్వాలని ముందుకు వచ్చి నిరుపేద 30 మంది విద్యార్థులకు ఉచితంగా బస్ పాసులను అందించి పదిమందికి ఆదర్శంగా నిలిచింది. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న దివ్యాంగురాలు తలపాక లావణ్య తనకు చూపు కరువైన ఇతరులకు చేయూత అందించడంలో ముందుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు ఉచిత బస్ పాసులను ఆర్టీసీ అందిస్తున్నప్పటికీ దాని కోసం అయ్యే ఖర్చును ఆమె భరించడానికి ముందుకు వచ్చింది. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాలలో విద్యార్థులకు బస్సు పాసులను అందించింది. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ రవీంద్రనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డిఎం శోభారాణి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి వేల్పుల ప్రభాకర్, సిఆర్పి అమరేందర్, ఉపాధ్యాయులు టి. పవన్ కుమార్, ఏ. సమ్మయ్య, ఈశ్వర్ రెడ్డి, సొల్లు సారయ్య, మారుతి ప్రసాద్, నందం, ఆసియా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన

**సూర్య, జమ్మికుంట**




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో గల ప్రజలకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో గల ప్రజలకు ఆరోగ్య పరీక్షలు, ఎన్సిడి పరీక్షలు నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వర్షాకాలంలో సంభవించే వ్యాధుల మీద, డ్రై డే మీద అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సంధ్యారాణి, మోహన్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్వైజర్స్ అరుణ, సదానందం, వైద్య సిబ్బంది సరళ, రమాదేవి, ఆశా కార్యకర్తలు స్వప్న, రమాదేవి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య సుల్తానాబాద్**



పట్టణంలోని మార్కండేయ కాలనీలోని పెరికేగిద్దె ఆంజనేయస్వామి ఆలయంలో నూతన ఆంజనేయస్వామి అభిషేక విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్టించారు. సుల్తానాబాద్ మాజీ ఎంపీటీసీ, కోఆప్షన్ సభ్యులుగా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గొట్టం మల్లయ్య పేరిట ఏర్పాటు చేసిన ట్రస్టును కరీంనగర్ మాజీ మేయర్ సివిల్ సప్లై రాష్ట్ర మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ శనివారం ప్రారంభించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ బాధ్యులు గొట్టం మహేష్ తెలిపారు. శనివారం ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పూజలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు మహేష్ అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ కార్పొరేటర్ సాధవేణి శ్రీనివాస్ తో పాటు మాజీ ఎంపీపీ బాలాజీ రావు, వికాస తరంగిణి చీఫ్ కో ఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, సునిత స్వరూప, పొదిల్ల రమేష్ ,పలువురు పాల్గొన్నారు

## కమాన్‌పూర్ గ్రామ కార్యదర్శిగా తిరుపతి

**సూర్య కమాన్ పూర్**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా ముల్మూరి తిరుపతి నూతనంగా వచ్చి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యదర్శిగా పనిచేసిన అల్వాల మారుతి ధర్మారం మండలం వనపర్తికి బదిలీపై వెళ్లారు. ఇటీవలే నూతన కార్యదర్శులు వివిధ గ్రామాలకు కేటాయించిన కమాన్ పూర్ గ్రామపంచాయతీకి ఎవరిని కేటాయించకపోవడంతో గుండారం కార్యదర్శి బచ్చల ప్రసాద్ కు అదనపు బాధ్యతలు ఇచ్చారు. దీంతో తిరుపతి గ్రామ కార్యదర్శిగా చేరడంతో తొమ్మిది గ్రామపంచాయతీలో పూర్తిస్థాయిలో కార్యదర్శులు బాధ్యతల్లో కొనసాగుతున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి ఎంపీడీవో మునుగంటి సురేష్ ఎంపీఓ కాటం భాస్కర్ లు నియామక ఉత్తర్వులను అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 4వ తేదీ ఆదివారం రోజున మరమ్మత్తులు ఉన్న కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని హుజురాబాద్ టౌన్ ట్రాన్స్ కో ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా హుజురాబాద్ పట్టణంలోని గణేష్ నగర్, మామిండ్ల వాడ, అన్నపూర్ణ థియేటర్, జమ్మికుంట రోడ్డు, సూపర్ బజార్ రోడ్డు, రెడ్డి కాలనీ, కేరళ స్కూల్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సమ్మె విచ్ఛిన్న ప్రయత్నాలను ఏజిల్ కాంట్రాక్టు సంస్థ మానుకోవాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (టియుసీసీ) ఆధ్వర్యంలో 2వ రోజు జరుగుతున్న సమ్మెను విచ్చిన్నం చేయడానికి ఏజిల్ సంస్థ యాజమాన్యం అయినా బషీర్ తీవ్ర ప్రయత్నాలు చేసాడని బండారి శేఖర్ తెలిపారు. మహిళా కార్మికులు డ్యాటీలు చేయాలంటూ అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. కార్మికులకు ఫోన్ చేసి డ్యూటీ చేస్తారా లేదా లేకుంటే మీ సంగతి చూస్తాను అంటూ, నాకు మీరు దొరుకుతారు అంటూ భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ఎవ్వరు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన కార్మికులందరూ ఐక్యంగా సమ్మెను కొనసాగించడం జరుగుతుంది తెలిపారు. 2వ రోజు జరుగుతున్న సమ్మెకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి హాజరై కార్మికులు చేసిన సమ్మెకు సంపూర్ణ మద్దతుగా తెలియజేశారు. మీరు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని మీ పోరాటంలో మేము కూడా భాగస్వామ్యం అయితమని తెలిపారు. ఏఐవైఎల్ యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. బద్రినేత కార్మికులు చేసిన సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్మిక సంఘం కో కన్వీనర్ కన్నం లక్ష్మణ్ పాల్గొని మద్దతు తెలియజేశారు. ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వీరరెడ్డి పెండింగ్ జీతాలు 11 గంటల వరకే ఇస్తామని చెప్పారు. కానీ జీతాలు రాలేదని పెండింగ్ జీతాలు ఇతర సమస్యలు పరిస్కారం అయ్యే వరకు పోరాటం నిర్వహిస్తామని బండారి శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు పి. అరుణ్, టి. కళావతి, ఉపాధ్యక్షులు పి. శారదా, నాయకులు సరళ, రేఖ, సతీష్, సాయి, అరుణ్, దివ్య, జ్యోతి, అంజలి, లత 250 కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

## పాము కాటుకు వ్యక్తి మృతి

**సూర్య గన్నేరు వరం**



పారువెల్ల గ్రామానికి చెందిన గోకులకొండ రాజేశం పాము కాటుకి గురై కరీంనగర్ సివిల్ హాస్పిటల్ నందు ట్రీట్మెంట్ పొందుతూ శనివారం చనిపోవడం జరిగింది. వారి కొడుకు తిరుపతి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేరస్తులను గుర్తించడంలో, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- ప్రజలు తమ భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన 64 సీసీ కెమెరాలను డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్, స్థానిక వ్యాపారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేరస్తులను త్వరగా గుర్తించి శిక్షించి బాధితులకు న్యాయం చేసే అవకాశం కలుగుతుందన్నారు.నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. పట్టణ, మండల,



అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపారులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. సిసి కెమెరాల ద్వారా సేకరించిన సాక్ష్యాల ద్వారా నేరస్థుడు పాల్పడిన నేరాన్ని కోర్టు నిరూపించవచ్చని అన్నారు. ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. సీసీ కెమెరాలను ప్రధాన రోడ్డు మార్గాల్లో ఏర్పాటు చేయడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలపై తగు సమీక్ష జరిపి రోడ్డు ప్రమాదాల నివాణకు తగిన జాగ్రత్త లో తీసుకోవచ్చు అన్నారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు లో ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ యొక్క సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో సహాయ సహకారాలు అందించిన డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్ ఓనర్స్, వ్యాపారులను జిల్లా ఎస్పీ సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా సుకుమార్ జయంతి వేడుకలు

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీ ప్రాంతానికి చెందిన ఉయ్యాల సుకుమార్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల లో సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులకు పలకలు, బలపాలు, నోట్ బుక్స్ ,పెన్నులను పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థు లకు, ఉపాధ్యాయులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ, కౌన్సిలర్లు మాట్లాడుతూ సుకుమార్ విద్యార్థి దశలో చురుకుగా ఉండేవాడని అన్నారు. వ్యాపారంలో రాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరమని తెలిపారు. చిన్నతనం నుండి సుకుమార్ అనేక సేవా కార్యక్రమాలు చేశాడని గుర్తు చేశారు. సుకుమార్ జయంతి, వర్ధంతి ల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం పేద విద్యార్థు లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేష్ం, సుకుమార్ తండ్రి ,విశ్రాంతి ప్రధానో పాధ్యాయుడు ఉయ్యాల నరసయ్య, కౌన్సిలర్లు షాబీర్, బలిజ పద్మా రాజారెడ్డి, మోర్తాడు లక్ష్మీనారాయణ, బద్ది సుజాత మురళీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, ఉయ్యాల శోభన్, సురేందర్, గిన్నెల శ్రీకాంత్, సామల వేణుగోపాల్, ఉయ్యాల శేఖర్, బొల్లె గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టగానే తల్లి పాలు తాగించాలి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని 8వ, అంగన్ వాడి కేంద్రంలో శనివారం తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ అంగన్ వాడి టీచర్ బోయిని సుజాత మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే తల్లి పాలు తాగించాలని, అప్పుడే తాగించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుందని తెలిపారు. అంగన్ వాడి కేంద్రంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం బరువు పెరుగుతారని వివరించారు. గర్భవతులు,బాలింతలు, మంచి ఆహారం తినాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని గర్భవతి అని తెలుసిన వెంటనే ప్రసవ సమయం లోసబ్ సెంటర్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. సీజన్లో వచ్చే వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడి టీచర్ బోయిని సుజాత, ఆశా వర్కర్ దివ్య,గర్భవతులు, బాలింతలు, పిల్లలు తదితరులు,పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో "ఫ్రెషర్స్ ఫియస్టా"

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య జూని యర్ కళాశాలలో ప్రథమ సంవత్స ర విద్యార్థులకు ద్వితీయ సంవత్స రం విద్యార్థులు అంగ రంగ వైభవంగా "ఫ్రెషర్స్ ఫియస్టా" పార్టీని ఏర్పాటు చేశారు. స్థానిక వాసవి గార్డెన్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ అధ్యక్షత వహించారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రారంభో పన్యాసం చేసిన ఆయన ఈ దేశ ప్రగతి ప్రతిభ పాటవాలు కలిగిన యువత పైననే ఆధారపడి ఉన్నదని చెప్పారు., విద్యార్థులు తమకు ఒక సంకల్పాన్ని నిర్దేశించుకుని దానిని సాధించుటకు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షిం చారు . ఈ దేశానికి ఆశాజ్యోతులైన విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగా లలో నైపుణ్యం సాధిస్తూ ముందుకు సాగాలని అన్నారు. 2023-24 సంవత్సరంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను సముచిత రీతిన సత్కరించారు. IIT, NEET లో ర్యాంకులు సాధించిన వారిని అభినందిం చారు. ఈ కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి నేరేళ్ల మల్లే శం గౌడ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని తల్లిదండ్రుల అభిరుచుల మేరకు విద్యార్థులు ఎదగాలని ఆశీర్వదించారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి నారు. ఈ కార్యక్రమంలో బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు అంద రినీ ఎంతగానో అలరించాయి. సీనియర్ విద్యార్థులు మాట్లాడుతూ జూని యర్ విద్యార్థులు వారి వారి కోర్సులలో ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ర్యాంకులు సాధించాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిం చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు, ఆఫీస్ సిబ్బంది, అన్ని తరగతులవిద్యార్థినీ విద్యార్థులుపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేశారు.

## శ్రీచైతన్య లోఫ్రెషర్స్ హంగామా

**సూర్య -కోరుట్ల**



పట్టణంలోనిశ్రీచైతన్య జూనియర్ కళాశాల లో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని జివిఎస్ గార్డెన్ లో జరిగిన వేడుకలలో విద్యార్థులు ఆటపాటలతో హెూరెంతించారు. పిల్లల నృత్యాలు చూపారులను ఆకట్టుకున్నాయి. కళాశాల కరస్పాండంట్ నలువల శేఖర్ రెడ్డి, ముసిపట్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో చదివితే భవిష్యత్తు లో మంచి స్థానంలో ఉండవచ్చుని, సెకండ్ ఇయర్ విద్యార్థులను ఆదర్శం గా తీసుకొని మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు.ఫస్ట్ ఇయర్ లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశాంసా పత్రాలు అందచేశారు .ఇట్టి కార్యక్రమం కు వచ్చిన అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండాలని, మంచి గా చదివి ఉన్నత స్థాయికి రావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో , ప్రిన్సిపాల్ కొప్పుల శ్వేత , అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు సాధించేవరకు జర్నలిస్టుల ఉద్యమం ఆగదు

**సూర్య జగిత్యాల**



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సాధిం చేవరకు ఉద్యమాన్ని కొనసాగి స్తామని ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నా రు. జర్నలిస్టుల ఇళ్ల సాధన ఉద్య మంలో భాగంగా గత ఐదు రోజు లుగా వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించిన జర్నలిస్టులు శనివారం నిరవధిక నిరసన దీక్ష ను ప్రారంభించారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన ఈ దీక్ష శిబిరంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘనాయ కులు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం అధికా రుల, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు మాపు అంటూ కాలం వెళ్లదీస్తూ జర్నలిస్టు లకు మొండిచేయి చూపించారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డు ఎక్కే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వపరంగా తమకు న్యాయంగా దక్కాల్సిన నివేశన స్థలాల విషయంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి తమకు న్యాయం చేసే వరకు వివిధ రూపాలలో దీక్షలను కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశా రు. జర్నలిస్టులు చేపట్టిన దీక్ష శిబిరానికి సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురే ష్, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లెల్ల బాలకృష్ణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, రంగు గోపాల్, సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీని వాస్, సుధాకర్, కిషోర్ సింగ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దోమల గంగా రాం, సతీష్ తదితరులు సంఘీభావం తెలుపగా మొదటి రోజు దీక్షలను భారత సురక్ష సమితి నాయకులు ఏసీఎస్ రాజు, కాశీనాథం, పుప్పాల సత్యనారాయణ, పోచమల్లు గంగారం తదితరులు విరమింప చేశారు.

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



ప్రజలకు స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని వాటర్ ట్యాంక్ వద్ద అపరిశుభ్రంగా ఉన్న చెట్లు , వర్షం నీటితో నిలువ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు.మున్సిపల్ పరిధిలో ఈనెల 5 నుంచి 9వ రకు నిర్వమిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జయపద్రం చేయాలని సూచించారు.నీటి ట్యాంకు ప్రతి పదిహేను రోజుల ఒకసారి శుభ్రం చేసి నీటి సరఫరా చేయాలని అన్నారు. అనంతరం చైర్పర్సన్ వద్ద సరఫరా అవుతున్న మంచి నీటిని తాగి పరిశీలించారు.ధరూర్ క్యాంప్ ఫిల్టర్ బెడ్ వద్ద సరఫరా అవుతున్న నీటిని తాగి తనిఖీ చేశారు.ఈకార్యక్రమంలో ఏఈ అనిల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వకుంటే రైతుల పక్షాన ఉద్యమిస్తాం

**- మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత**

**సూర్య జగిత్యాల**



రైతులకు అందాల్సిన ఎస్సారెస్పీ నీరు అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతులకి అండగా నిలవాలని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి కెనాల్ ను తాటిపెల్లి, మోరపల్లి, చలిగల్ రైతులతో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సారెస్పీ కెనాల్ నిర్వహణ అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం హయాంలో నీటిని జూన్ లోనే విడుదల చేసిన సంగతిని గుర్తు చేశారు. ప్రస్తుతం రైతుల గొంతు ఎండి పోతుందని వెంటనే నీరు విడుదల చేయాలనీ ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మండలిలో ఎమ్మెల్సీ ఎల్.రమణ,జిల్లా పార్టీ అద్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు.

# రైతులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**-మంత్రి శ్రీధర్ బాబుకు సుందిళ్ల గ్రామ రైతన్నల పాలాభిషేకం**
**-రైతుల పక్షాన నిలిచిన అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు**
**-తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు సుందిళ్ల గ్రామ రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు, పేరాల మహేశ్వర రావు మాట్లాడుతూ సర్వేనెంబర్ 390 లో ఉన్న రైతులు భూమిని నమ్ముకున్నటువంటి రైతులు ఎలాంటి నష్టపరిహారం అందక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనేక విధాలుగా సర్వేనెంబర్ 390 లో గల రైతులకు నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని పలు దఫాలుగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును రైతులు వేడుకోగా వాళ్ల బాధల్ని అర్థం చేసుకున్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి సర్వే నంబర్ 390 కి సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించలేక పొగ పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ఒకరి భూమిలో మరొకరికి భూమి రాసి గొడవలు సృష్టించిందని అలాగే రైతుకు ఉన్న భూమిని కుదిస్తూ స్థానికేతరులకు రాసుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీలకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందల రూపాయల కే గ్యాస్ సిలిండర్,తాజాగా రైతును అప్పుల ఊబిలో నుండి కాపాడుతూ మొదటి దఫా లక్ష రూపాయలు,రెండో దఫా లక్షన్నర రూపాయల రుణ మాఫీ చేస్తూ ఏ రాష్ట్రం చేయని సాహసం చేసి రైతుల పక్షాన నిలిచిన పార్టీ కాంగ్రెస్ అని తాజాగా నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ కల్పనే ధ్యేయంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని అన్నారు. రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర మాట్లాడుతూ....గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో భూములు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని గత బి అర్ నాయకుడు నేనే రాజు నేనే మంత్రి అన్న చందంగా ఇంట్లో కూర్చొని నకిలీ పత్రాలు తయారు చేసి రైతులను సింగరేణి యాజమాన్యం మరియు ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను మభ్య పెడుతూ వచ్చాడని అన్నారు. గత ప్రభుత్వంలో భూమి ఆధారంగా బ్రతికిన మాకు అన్యాయం జరిగిందనీ మాకు ఉన్న భూముల్లో వేరే వ్యక్తులకు రాశారని ఇదేంటి అని అడిగితే కేసులు పెడతామని, ఇంటి ముందర చావు డప్పు కొట్టిస్తానని, డబ్బులు రావని నన్ను కాదని ఎవరి దగ్గరికి పోయిన రానివ్వను అని భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా రైతుల పక్షాన నిలబడి సాధించిన తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల గ్రామ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముని్సపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహణ

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ కార్యాల యంలో చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి నిర్వహిం చారు. ఈ సమావేశంలో వర్షాకాలం దృష్ట్యా, 2024 ఆగస్టు నెలకు గాను సానిటేషన్ నిర్వహణ కొరకు ప్రైవేట్ లేబర్స్ ను నియమించుకొనుట గురించి , వీధి కుక్కల నివారణ మరియు రేబీస్ వ్యాధి నుండి రక్షణలో భాగంగా కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు, రేబీస్ వ్యాక్సిన్ చేపించుట, ఓపెన్ జిమ్ వద్ద పిల్లలు ఆడుకోవడం కొరకు పార్కును ఏర్పాటు చేయుట కు అవసరమగు అంశాలను పాలకవర్గ సభ్యులతో చర్చించి ఆమోదం తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛదనం - పచ్చదనం అవగాహన కార్యక్రమము వార్డ్ ఆఫీసర్, మెప్మా ఆర్పిస్, ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్స్ లతో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురే ష్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య , వార్డు కౌన్సిలర్లు గుండా విజయ లక్ష్మి పాపారావు, అరేపల్లి కుమార్ ,కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టే పద్మ రమేష్, చొప్పకట్ల హనుమంతరావు, వి.కే రవి, వేముల లక్ష్మి - సమ్మయ్య పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనంపై సమావేశం

**సూర్య ఓదెల**



ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తిరుపతి మాట్లాడుతూ 5, 7, 2024 నుండి 9 ,7 ,2024 వరకు ప్రతిరోజు నిర్వహించబోయే కార్యక్రమాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఒక్కో కార్యక్రమాలపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ,ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరుగుతాయని, గ్రామస్థాయి అధికారులు గ్రామ యువతను ప్రతి ప్రోగ్రాంలో పాల్గొనేలా చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మార్వో యాకన్న ,ఎం పి ఓ షబ్బీర్ పాష , ప్రభుత్వ వైద్యులు, గ్రామ ప్రత్యేక అధికారి ఏ పి ఎం లతా మంగేశ్వరి, ఏ ఎన్ఎంలు సిసిలు,ఐకేపి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వీడండి... అవయవ దానాలు చేయండి చేయించండి

**సూర్య 8ఇంక్లైన్ కాలనీ**



జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా ఈ రోజు యంవిటిసి అర్జీ 2 లో జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా నేత్ర అవయవ దేహ దానాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సింగరేణి నూతనంగా చేరిన ఉద్యోగస్తులకు అందత్వ నివారణకు సదాశయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి అవగాహనా కల్పించాడు. కోట్ల రూపాయలు పెట్టిన దొరకని మానవ సంజీవినులైన నేత్ర అవయవాలను మరణం తరువాత మట్టిలో కలపకుండ దానం చేసి మరణించి జీవించాలని తెలిపారు. అవయవ దానం కు ముందుకు వచ్చిన 38సింగరేణి ఉద్యోగులకు డోనార్ కార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమమునకు అనుమతించిన వీటీసీ మేనేజర్ రంగారెడ్డి, ఎస్ఎంఎస్ ప్లాంట్ పిఓ నూక రమేష్ ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వీటికి మేనేజర్ రంగారెడ్డి ఏటిఓ మురళీకృష్ణ , సూపర్వైజర్లు మహేష్, సతీష్ ,తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సుందిళ్లలో తల్లి పాల వారోత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు, తల్లికి మొదటగా వచ్చే మురిపాల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ఆరు నెలల నుంచి బాబుకు అన్న ప్రసన్న కార్యక్రమం, గర్భిణీల బరువులు, ఎత్తులు చూడడం జరిగింది. పిల్లల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పల్లె అనిత, హెల్త్ సూపర్వైజర్ సీతారామయ్య, ఏఎన్ఎంలు శోభరాజ్, స్వరూప, ఆశా వర్కర్లు లక్ష్మీ, రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ తిరుపతమ్మ,విజయ,ఈ. చంద్రకళ,అను,వసంత తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణీ

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహా మండలి సభ్యులు, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్ శనివారం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవీ రాజ్ కుమార్ మాట్లాడుతూ హెల్త్ కార్డుల ద్వారా న్యాయవాదుల కుటుంబ సభ్యులకు 2 లక్షల వరకు వైద్య సదుపాయం, న్యాయవాదికి 10 లక్షల ప్రమాధ భీమా వర్తిస్తుందని తెలిపారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీవీ రాజ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, న్యాయవాదులు పెగడ శ్యాం సుందర్, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాకర్, ఆకుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళాభివృద్ధి శిశుసంక్షేమ ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పావతి ఆధ్వర్యంలో చీకురాయి గ్రామంలోనీ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పుష్పావతి తల్లిపాల యొక్క ప్రాముఖ్యత, పౌష్టికాహారం, పిల్లల ఇమ్యునైజేషన్ గురించి , బాలింతలకి గర్భవతులకు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా సఖి కేంద్రం యొక్క సేవలను గురించి, అత్యవసర పరిస్థితిలో డయల్ చేయాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ నీ గురించి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న వివరించారు. పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శైలజ , ఎం ఎల్ హెచ్ పి నవీన్ , ఏం న్ ఏం శ్యామల , సఖి కౌన్సిలర్ సౌజన్య , జెడ్పిహెచ్ఎస్ హెచ్ ఎం సదానందం ,ఆశ వర్కర్ స్వప్న , అంగన్వాడీ టీచర్ రజిత , గర్భిణీ స్త్రీలు బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ,మాదిగ ఉపకులాల పోరాట ఫలితమే సుప్రీంతీర్పు

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజ నర్సయ్య**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



గత 30 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాలు ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాట ఫలితంగానే సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నర్సయ్య అభిప్రాయ పడ్డారు. పెద్దపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ న్యాయస్థానం తీర్పును బీఎస్పీ స్వాగతిస్తుందన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజం స్థాపనకు సుప్రీం తీర్పు ఎంతగానో తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కాన్షీరాం కలలుగన్న దళిత జాతి అభివృద్ధికి ఈ తీర్పు దోహదపడుతుందని అన్నారు. వర్గీకరణ పోరాటంలో దళిత జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ ఎంతగానో శ్రమించారని కితాబునిచ్చారు. వర్గీకరణ తీర్పుకు బీజేపీకి సంబంధం లేదన్నారు. బీజేపీకి మెజారిటీ ఉన్నా పార్లమెంటులో బిల్లు పెట్టి ఆర్టికల్ 341కి సవరణ చేయలేదని మండిపడ్డారు. ఈ తీర్పు రావడంలో పంజాబ్ లో అప్పుడు అధికారంలో అన్న కాంగ్రెస్, ఇప్పుడు అధికారంలో ఉన్న ఆమ్ఆద్మీ పార్టీ ప్రభుత్వం, సుప్రీం న్యాయవాదులు కపిల్ సిబల్, సల్మాన్ ఖుర్షీద్ పాత్ర ఉన్నదన్నారు. చంద్రబాబు కేసులో వాదనలు వినిపించిన సిద్దార్థ్ లుత్రా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా వాదించాడని పేర్కొన్నారు. సుప్రీం తీర్పును అన్ని రాష్ట్రాలు త్వరితగతిన అమలు చేయాలని కోరారు.

## స్వచ్ఛ ధనం..పచ్చదనం పై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం స్వచ్ఛ దనం.. పచ్చదనం పై అధికారులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా విరివిగా మొక్కలు నాటి వాటి పోషణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలకోటి రామ్మోహన చారి, ఎంపీ ఓ సుదాటి గోవర్ధన్ రావు, ఏపిఎం



ఆశాడపు కనకయ్య. ఏపీవో మంజుల, పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి సీసీలు, వివోలు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## -నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 5 నుండి 9 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శనివారం ఇక్కడి నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీ లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇట్టి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రామగుండం నగరం లో ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విధివిధానాలను అనుసరించి ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించినట్లు తెలిపారు. ఆగస్టు 5 న ప్రారంభ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, వార్డు కమిటీ సభ్యుల సహకారంతో స్వచ్ఛదనం-పచ్చదనం మెరుగుపరచడం పై అవగాహనా సమావేశాలు ర్యాలీ, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 6 న త్రాగు నీటి వనరులు, వాన నీటి సంరక్షణ కు సంబందించిన పనులు, 7 న నీరు నిలిచిన గుంతలను పూడ్చడం, మురుగు నీరు నిలువ ఉండకుండా ఏర్పాట్లు చేయడం, 8న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో జ్వర సర్వే, అంటువ్యాధుల వ్యాప్తి నివారణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో కుక్కల సర్వే , మనుషులపై దాడి చేసే స్వభావం ఉన్న వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైజ్ చేయడం, జంతు జనన నియంత్రణ కేంద్ర నిర్వహణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఆగస్టు 9 న డ్రై డే పాటిస్తూ నివాస గృహాలతో పాటు ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయడం, శిధిలావస్థ కు చేరుకున్న భవనాలు, గోడలను గుర్తించి తొలగించడం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి విజయవంతంగా నిర్వహించడానికి అందరు సహకరించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు, సూపరిండెంట్ మనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ఫోర్స్ ఎన్ఎస్వి పాఠశాలలో
## ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు

**సూర్య మల్యాల**



స్నేహానికి ఆస్తులు, కులం, మతం, హోదాలు వంటి బేధాలు లేకుండా కష్టం, సుఖం, బాధ, ఎంజాయ్ అన్నింటిలోనూ తోడు ఉంటాడు. ఇంట్లో వాళ్లతో చెప్పుకోలేని విషయాలెన్నో స్నేహితులతో పంచుకుంటాం. అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు శనివారం మల్యాల ఎక్స్ రోడ్డు గల ఆల్ఫోర్స్ ఎన్ ఎస్ వి పాఠశాలలోని ముందస్తు స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూఅందరి జీవితంతోనూ స్నేహితుడు ఉంటాడు. స్నేహితులుగా ఉండి కష్ట సుఖలతో పాటు మంచి చెడులను తెలుసుకుంటారని అన్నారు.ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం ను ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గ్రాండ్ గా సెలబ్రేష్ చేసుకుంటాంఅని ఆయన తెలిపారు మల్యాల ఎక్స్ రోడ్లో గల ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తుగా విద్యార్థులు ఫ్రెండ్షిప్ బ్యాండ్లను ఒకరిని ఒకరు కట్టుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## ఆగస్టు 5వ తేదీ ప్రజావాణి రద్దు

### - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ఆగస్టు 5 వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసి నట్లు కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రోజు న జిల్లా అధికారులు ఈ కార్యక్రమం లో నిమగ్నమై ఉన్నందున ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు. తిరిగి వచ్చే సోమవారం యథావిధిగా ప్రజావాణి ఉంటుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు .

## అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మ నగర్ గ్రామంలో ఎల్ఎండి కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో, ఆగస్టు 1 – 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలలో బాగంగా అన్నప్రాసన వేడుక నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ICDS CDPO శ్రీమతి ,పోషణ్ అభియాన్ సిబ్బంది ప్రణీత, ANM, ఆశ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. ముఖ్యంగాICDS CDPO శ్రీమతి 'తల్లిపాల ఆవశ్యకత గూర్చి వివరించారు. ముర్రుపాలు పట్టడం వలన బిడ్డకు కలిగే లాబాల గురించి వివరిం చారు.తల్లిపాలు ఇవ్వకపోతే కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. పిల్లల బరువులు, ఎత్తులు చూడడమైనది. SAM, MAMపిల్లల తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు కవిత, పద్మ, అంబిక పాల్గొన్నారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని సబ్ జైలు ను శనివారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి. ప్రతిమ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సబ్ జైలులోని వంటగది, భోజన వసతి, ఖైదీల ఆరోగ్య విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంతే కాకుండా అండర్ ట్రయల్ ఖైదీల యోగాక్షేమాలను ఆరా తీశారు. ఖైదీలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ కోర్టు రాయల్స్ ఎస్పి, ఏసీబి ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి వివేక్ తో పాటు హుజురాబాద్ మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్ సబ్ జర్జి కే. వెంకటేష్, మొదటి అదనపు న్యాయమూర్తి పద్మశాస్త్రి లు ఉన్నారు.

## లోక కళ్యాణార్థం కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో లోకకళ్యాణార్థం చేపట్టిన కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన కార్యక్రమం రెండవ రోజు దిగ్విజవంతమైంది. మహిళలు భారీగా తరలివచ్చి కుంకుమార్చనలో పాల్గొన్నారు.సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీరాజశ్యామల,శ్రీ వారాహి సహిత,శ్రీ లలితా త్రిపుర సుందరీ,శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీనారాయణ దేవాలయాల 3వ వార్షికోత్సవం సందర్భముగా కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన పూజలు జరుగుతున్నాయి.రెండవ రోజు సుహాసినిలు భారీగా తరలివచ్చి ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదమూర్తులైన రమేష్ పంతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవ్వేత్తంగా జరిగింది.లోక కళ్యాణార్థం,సిరిసిల్ల పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,వస్త్ర వ్యాపారం సజావుగా సాగాలని కాంక్షిస్తూ ఈ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ సాగర్ గురుస్వామి తెలిపారు. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం లో సుమారు 48 లక్షల కుంకుమ పూజలు పూర్తయ్యాయి.ఈనెల 9 వరకు కుంకుమార్చన కార్యక్రమం కొనసాగనుంది.ఈ కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

### శిథిలావస్థలో కొత్తపల్లి పట్టణ వెటర్నరీ కార్యాలయం
## నూతన భవనాన్ని నిర్మించాలని పలువురి వేడుకోలు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలోని వెటర్నరీ పశు వైద్యశాల పురాతన ఇంటిలోనే కొనసాగుతూ ఉంది. ఎప్పుడు వర్షం పడిన వర్షం తాకిడికి ఆఫీస్ లోపలికి నీరు వస్తూ పనులకు తీవ్ర జాప్యం కలుగుతుందని పలువురు తెలియజేశారు. పశు వైద్యశాలకు వెళ్లాలంటేనే కొత్తపెల్లి పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల రైతులు భయాం దోళనకు గురవుతూ ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. తక్షణమే కొత్తపెల్లి పట్టణంలో ఉన్న శిథిలావస్థలో ఉన్న వెటర్నరీ పశువైద్యశాలను అన్ని సదుపాయాలు గల భవనంలోకి మార్చాలని పాలువురు డిమాండ్ చేస్తున్నారు.

### స్వచ్ఛదనం, పచ్చదనంపై
## జిల్లా సమైక్య సమావేశంలో మహిళలకు అవగాహన

**- కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**



స్వచ్ఛతనం, పచ్చదనంపై మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ నిర్వహించారు. జిల్లా సమైక్య సమావేశానికి విచ్చేసిన మహిళా శక్తి కార్యక్రమాల పైన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగిందని, ప్రతి మహిళా శక్తి క్రమంలో భాగం పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం జిల్లాను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి మహిళా సంఘ సభ్యురాలు ఐదవ తారీఖు నుండి తొమ్మిదవ తారీకు వరకు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిపిఓ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ మురళీకృష్ణ, వెటర్నరీ డాక్టర్ డీపీఎంలో రవీందర్రావు, సుధాకర్, రమేష్ బాబు వకుల ఏబీఎంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, మండల సమైక్య ప్రతినిధులు శ్రీనిధి సంబంధించి జోనల్ మేనేజర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణికి కేంద్ర మంత్రి,ఎమ్మెల్యేల నివాళులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే.అయితే నియోజకవర్గ కేంద్రం చొప్పదండిలో శనివారం రూపాదేవి సంస్మరణ సభ నిర్వహించారు. కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని రూపాదేవి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. సత్యం ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అలాగే సిరిసిల్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మైనంపెల్లి హన్మంత రావు, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ తో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులు అర్పించారు.వారి వెంట డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాళి

**సూర్య ,వేములవాడ**



చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని జిఆర్ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఇటీవల మరణించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపా దేవి సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని, వారిచిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేడిపల్లి సత్యంకు మనోధైర్యం కల్పించారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవం

**సూర్య, రాయికల్**



తెలంగాణలో జరిగే ముఖ్యమైన పండుగలలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని బోనాల కార్యక్రమాన్ని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతోపాటు, ఉపద్యాయినిలు అమ్మవారికి బోనం సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లలందరికీ మంచి చదువులు,బుద్ధి,ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నారు. అలాగే జాతీయ అవయవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు కూడా అవయవ దానం చేయాలనీ పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి యజ్ఞశ్రీ,రాజేష్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# సమగ్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టం అమలుచేయాలి

## - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సూర్య వేములవాడ**



రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు గ్రామీణ కూలీలకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.శనివారం రోజున స్థానిక బింగి మహేష్ ఫంక్షన్ హాలో జరుగుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ రాజకీయ శిక్షణ తరగతులను చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పాలకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు కోసం కృషిచేయాలని, అందులో భాగంగానే వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల భృతి చెల్లించాలని, ఆసరా పెన్షన్ మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కూలీలకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజు వారి కూలి 700 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులతో పాటు సమ్మర్ అలవెన్స్ వెంటనే విడుదల మున్సిపాలిటీ లలో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేయాలని అన్నారు. గ్రామాల్లో చాలా సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఇండ్లు మంజూరి చేయకపోవడం వల్ల ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని,అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించి ఉన్న ఇండ్లను వెంటనే అర్హులైన పేదలకు పంపిణి చేయాలని అన్నారు. ప్రస్తుత పాలకులు వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూలీ బందు పథకం అమలు చేయాలని, ఎన్నికల గ్యారంటీ లలో భాగంగా ఇండ్లు లేని పేదలకు గృహ జ్యోతి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వడమే కాకుండా ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇచ్చి 6 లక్షల రూపాయలు ఇవ్వాలని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సాగు భూమి లేని వ్యవసాయ కూలీలకు, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ భూములను పంపిణి చేయాలన్నారు. లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పోరాటలు చేస్తామని చాడ వెంకటరెడ్డి హేచ్చరించారు.క్లాసుల ప్రారంభ సూచికగా జాతీయ కార్యవర్గ సభ్యులు కార్మిక జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె. కాంతయ్య, నక్క బాలమల్లేష్ రాష్ట్ర నాయకులు కొయ్యడ సృజన్ కుమార్, తాటి వెంకటే శ్వర్లు, జంగయ్య, యేసు, లింగారెడ్డి ఎగుర్ల మల్లేశం,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు కడారి రాములు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే రోగనిరోధక శక్తి పెరుగుతుంది

**- డాక్టర్ రేణుక** **సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో నవజాత శిశువులకు అందించే తల్లిపాలతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని డాక్టర్ రేణుక అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం తడగొండ అంగన్వాడీ కేంద్రం 2 లో నిర్వహించిన సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రసవించిన గంట లోపే శిశువుకు ముర్రు పాలు పట్టించాలన్నారు. వీటిలో రోగ నిరోధక శక్తి అత్యధికంగా ఉండి, బాహ్య ప్రపంచం లోకి వచ్చిన చిన్నారులకు వ్యాధులు దరి చేరకుండా అడ్డు కుంటుందన్నారు. పుట్టిన నాటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. ప్రతి గర్భిణీ, బాలింత అంగన్వాడీ కేంద్రాల్లోనే భోజనం చేయా లన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకంలో భాగంగా వారికి పౌష్టికా హారం అందజేస్తారని వెల్లడించారు. అలాగే ప్రతి నెల బరువు తెలుసుకోవాలని, శుక్రవారం సభలకు హాజరై తమలో ఉండే అనారోగ్య లక్షణాలు అంగన్వాడీ టీచర్లకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, కార్యదర్శి మల్లేష్, అంగన్వాడీ టీచర్ రాజమణి, ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత, సువర్ణ,తల్లులు పాల్గొన్నారు

## 14వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 14వ రోజుకు చేరాయి.సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుండి గట్టెక్కించాలని ప్రభుత్వ ఆర్డర్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 14వ రోజు కొనసాగాయి.ఈ దీక్షలను సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి ప్రారంభించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై సుమారు 30 వేల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని అసెంబ్లీ సమావేశాల్లో సమస్యకు పరిష్కారం దొరుకు తుందని ఎదురుచూసిన సిరిసిల్ల ప్రజలకు నిరాశ మిగిలిందనీ పంతం రవి అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయంపై చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టకపోవడం చాలా దుర్మార్గమ ని అన్నారు.ఇప్పటికే ఈ వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోవడం ఫలితంగా సిరిసిల్ల ప్రాంతంలోని అన్ని రంగాలపై దాని ప్రభావం పడిందని ఈ విషయంపై ఈప్రాంత ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరబత్తిని మల్లేశం,వెల్ది నాగరాజు,అంబటి రవీందర్,సకినాల మహేష్,బింగి రమేష్,జిందం దేవదాసు,గుండేటి ఆనందం,సూరంపల్లి రాజు, మార్గం నరేష్ లు దీక్షల్లో కూర్చున్నారు.

## స్వగ్రామానికి చేరిన వలస జీవి మృతదేహం

**-మల్లారెడ్డిపేటలో విషాద ఛాయలు**

**సూర్య గంభీరావుపేట**



ఉన్న ఉళ్లో ఉపాధి లేక, బిడ్డ పెండ్లికి చేసిన అప్పులు తీర్చుదామని ఆశతో గల్ఫ్ దేశం వెళ్లిన వలస జీవి శవపేటికలో శవమై ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన గెరిగంటి అంజయ్య బిడ్డ పెళ్లికి చేసిన అప్పులు తీర్చడానికి ఆరేండ్ల క్రితం దుబాయి వెళ్ళాడు. తను పనిచేస్తున్న కంపెనీలో సరిగ్గా జీతం ఇవ్వకపో వడం, కొద్ది రోజులకే కంపెనీ మూసివేయడంతో రోడ్డున పడ్డాడు.ఎక్కడ పని దొరకకపోవడం, చేసిన అప్పులను ఎలా తీర్చాలని మానసిక ఆందో ళనకు గురై అనారోగ్యం పాలై ఫుట్ పాత్ పై మరణించాడు.పాస్ పోర్టు కంపెనీ



యాజమాన్యం వద్ద ఉండిపోవడంతో డెడ్ బాడీని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు అష్టకష్టాలు పడ్డారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసకువెళ్లగా, వెంటనే స్పందించి ఇండియన్ ఎంబసి లెటర్ పంపించగా, గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి గుండాల్లి నర్సింలు, ఎన్నారైయసరవేణి ఆంజనేయులు చొరవతో మృతదేహం శనివారం ఇంటికి చేరింది .ప్రభుత్వం గెరిగంటి అంజయ్య కుటుంబం నిరుపేద కుటుంబం అని, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

**సూర్య కోనరావుపేట**

పెండింగ్ లో ఉన్న మిడ్ డే మీల్స్ కార్మికుల 4 నెలల వేతనాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జవాజి విమల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మిడ్ డే మీల్స్ కార్మికులతో కలిసి డిప్యూటీ తాహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత సంవత్సరం అక్టోబర్ నెల నుంచి ఇప్పటివరకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఎగ్స్ బిల్లులను చెల్లించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ. వేల వేతనాన్ని నాలుగు నెలల నుంచి విడుదల చేయకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని రూ.10 వేల వేతనాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మిడ్ డే మీల్స్ కార్మికుల పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవిత,బాలమణి, నరసవ్వ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా పాలు వద్దు.. తల్లిపాలు ముద్దు

**తల్లిపాలు ప్రాముఖ్యతపై అంగన్వాడి ఉపాధ్యాయుల అవగాహన**

**సూర్య వేములవాడ**



తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టించాలని, అంగన్వాడి ఉపాధ్యాయులు శనివారం వేములవాడ పట్టణంలోని వివిధ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ముర్రుపాలపై తల్లిపాల వారోత్సవాలు భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ డబ్బా పాలు వద్దు తల్లిపాలు పసి పిల్లల ఎదుగుదలకు శ్రేయస్కరమని మాతృమూర్తులకు సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందని, ముర్రుపాలు ప్రాముఖ్యతను క్షుణ్ణంగా వివరించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఏ సరస్వతి, ఎస్ మీనాక్షి, ఎం మునెమ్మ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2లక్షల50వేల ఎల్ఓసి అందజేత

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



ప్రజాఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు.గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన నారం బాలయ్య ఆరోగ్య బాగా లేక ఆర్థిక ఇబ్బందుల వలన కార్పొరేట్ హాస్పిటలకు వెళ్ళలేని పరిస్థితిలో వైద్యం కోసం ఎదురుచూస్తున్న విషయం మల్లారెడ్డిపేట గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ రెడ్డీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రవి ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆది శ్రీనివాస్ 48 గంటల్లోపు బాలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బాలయ్య వారి కుటుంబం కేకే మహేందర్ రెడ్డి ఆది శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోమిటీ శెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి శెట్టి రవి సతీష్ రెడ్డి చంద్రశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## జూకంటికి శుభాకాంక్షలు తెలిపిన రచయిత సంఘం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లకు చెందిన ప్రముఖ కవి జూకంటి జగన్నాథంకు నాగుల మల్లయ్య స్మారక అవార్డు రావడం పట్ల మానేరు రచయితల సంఘం కార్యవర్గం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు టివి నారాయణ మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను ప్రపంచీకరణపై,కవిత్వంతో పాటు కథలు రాశారని ఇప్పటికి వ్యాసాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలగొండ రవి,ఆడెపు లక్ష్మణ్, బూర దేవానందం,చిటికెన కిరణ్ కుమార్,జిందం అశోక్,ఈడెపు సౌమ్య,గణేష్,అంకారపు రవి, తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన వైద్య సిబ్బంది

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.వసంత రావు ఆదేశానుసా రం, డివైడిఎంహెచ్ఓ.డాక్టర్ బి.రాజ్ గోపాల్ ఎన్ సివిబిడిసి ప్రోగ్రాం ఆఫీ సర్ ఆధ్వర్యంలో సిరిసిల్లలో ని ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికముగా తనికి చేయడం జరిగిందని అన్నారు.ఇం దులో భాగము గా సాదారణ ప్రసవాలు,సి-సెక్షన్ ప్రసవాలు, అబార్షన్స్, వర్షా కాలంలో వచ్చే వ్యాదులు డెంగ్యూ, మలేరియా,చికున్ గున్యా,టైఫాయిడ్,డయేరియా, హాస్పిటల్ ల్యాబ్ రిజిస్టర్ లు,రికార్డ్స్ తనికి చేయడం జరిగిందని అన్నారు.డెంగ్యూ,మలేరియా పాజిటివ్ రిపోర్ట్ వస్తే జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారికి విధిగా సమాచారం ఇవ్వాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాల చంద్రం,హెచ్ఇ బాలయ్య,ఎంపిహెచ్ఎ మహేశ్ గౌడ్ పాల్గొన్నారు.

# దొంగ నోట్ల ముఠా అరెస్ట్..

## - 7లక్షల నకిలీ నోట్లు, కారు, ద్విచక్ర వాహనం - ఆరు సెల్ ఫోన్ లు స్వాధీనం
## - వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఉమామహేశ్వర రావు.

**సూర్య మెట్‌పల్లి**



జల్సా కు అలవాటుపడి నకిలీ నోట్లు చలామణి చేస్తున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగిత్యాల జిల్లా తాళ్ల ధర్మారంకు చెందిన సదాల సంజీవ్, జగిత్యాల పట్టణానికి బిట్టు శివకుమార్, నిర్మల్ జిల్లాకు చెందిన మగ్గిడి కిషన్, కళకుంట్ల గంగారం, బొంగురాల పుల్లయ్య, మునిమేకల అశోక్ అనే ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి దాదాపు 7 లక్షల నకిలీ నోట్లు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, ఆరు సెల్ఫోన్లు, ఐదువేల 50 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.వీరు ఇద్దరు చొప్పున ఒక ముఠాగా ఏర్పడి లక్ష రూపాయల నిజమైన నోట్లకు పది లక్షల నకిలీ నోట్లు ఇస్తామని చెప్పి అసలు నోట్లు తీసుకొని వచ్చిన సమయంలో పోలీసులు పోలీసులు అంటూ అరుస్తూ ద్విచక్ర వాహనం పై వచ్చి అసలు నోట్లు లాక్కొని పారిపోయే వారని నిందితులు గత సంవత్సర కాలంగా హైదరాబాద్,ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో కొందరి వద్ద 10 లక్షల వరకు డబ్బులు లాక్కొని పరారీలో ఉన్న వీరు ఈ నెల 1వ తేదీన మెట్‌పల్లి మండలం పెద్దగుండు వద్ద దాబా యజమాని రాజేందర్ వద్ద లక్ష రూపాయలు లాక్కొని వెళ్లిపోగా రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ చిరంజీవి లు గాలింపు చర్యలో భాగంగా వెంకట్రావుపేట్ వీరేంద్ర దాబాలో గుర్తించి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించామని తెలిపారు. నకిలీ నోట్ల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై చిరంజీవి, రాజు, పోలీస్ సిబ్బందిని, డీఎస్పీ ఉమామహేశ్వరరావు అభినందించారు.

# ఆవులపై పులి పంజా రెండు ఆవుల మృతి

## -గోరంటాల గ్రామంలో ఘటన.
## -భయాందోళనలో ప్రజలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామంలో శుక్రవారం రాత్రి ఆవుల పై పులి దాడి చేయడంతో రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. గోరంటాల గ్రామానికి చెందిన కొమిరిశెట్టి చంద్రం అనే రైతు తన ఆవులను మెట్టు ఒర్రె ప్రాంతంలో గల తన వ్యవసాయ పొలం దగ్గర రోజు మాదిరిగానే అక్కడే ఉంచి రావడంతో శుక్రవారం రాత్రి ముగా జీవాలపై పులి దాడి చేసి పొట్టన పెట్టుకుంది.అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి బిట్ ఆఫీసర్ రమేష్ లు ఘటన స్థలాన్ని పరిశీలించి రైతులు గ్రామస్థులకు జాగ్రత్త గా ఉండాలని సూచనలు చేశారు.

# నిందితులకు శిక్షపడుటలో పోలీసులతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్ర

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్
## - పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నిందితులకు శిక్షపడుటలో పోలీసులతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్ర ఉంటుందనీ కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ అన్నారు.కరీంనగర్ కమిషనరేట్ కేంద్రం లోని కాన్ఫెరెన్స్ హాలు నందు శనివారంనాడు కమిషనరేట్ లోని పోలీసులు, జిల్లా లోని అన్నీ కోర్టులకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడుతూ వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణ, కోర్టులో వచ్చే ట్రయల్, క్రైమ్ డీటెయిల్ ఫారం, ఛార్జ్ షీట్ లలో దొర్లే పొరపాట్లను సరిచేస్తూ సదరు పోలీస్ అధికారులకు సూచన చేయడం, పోలీసు అధికారులు సాక్షులను సరైన పద్దతిలో ప్రొడ్యూస్ చేయు పద్ధతి, మొదలైన అనేక అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. కేసులు వీగిపోకుండా సరైన పద్దతిలో ఇరువురి సమన్వయంతో నిందితులకు శిక్షపడేలా కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాల్లో తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేస్తామని, అట్టి సొమ్మును భాదితులకు అందజేయుటలో సంబంధిత మేజిస్ట్రేట్ ల యొక్క అనుమతి ద్వారా బాధితులకు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో వుండి సీసీ నెంబర్లు రాని కేసులకు సీసీ నంబర్లు తీసుకోవాలని తెలిపారు.దేశ వ్యాప్తంగా అమలవుతున్న నూతన చట్టాలను అమలుచేసే సమయంలో పోలీసు అధికారులకు ఏర్పడే సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ తో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి. లక్ష్మి ప్రసాద్, ఏసీపీ లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు ఇండియన్ ట్యాలంట్ ఒలంపియాడ్లో

## బంగారు, రజత, కాంస్యం, మెడల్స్ ఆఫ్ ఎక్స్లాన్స్

**సూర్య కొత్తపల్లి**



ప్రతి విద్యార్థి పోటీపరీక్షల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉండాలని, విజయం సాధించాలనే ఉత్సాహం ఉండాలని తద్వారా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రముఖ ఒలంపియాడ్ ఇండియన్ ట్యాలెంట్ ఒలంపియాడ్ వారు నిర్వహించినటువంటి రాష్ట్ర స్థాయి వివిధ ఒలంపియాడ్ బంగారు, రజతం, కాంస్యం, మెడల్స్ ఆఫ్ ఎక్సెన్స్ సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం, సాధన, సృజనాత్మకత, పోటి తత్వాన్ని మెరుగుపర్చుకొని ఉత్తమంగా ఉండి సమాజంలో మెదలాలని కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు అనుగుణంగా ఈ వనరులను సమకర్చడమే కాకుండా వివిధ స్థాయిలో నిర్వహించబడే పోటీ పరీక్షలలో పాల్గొని ఘనవిజయాలను నమోదుచేసి ఆదర్శంగా ఉండాలని సూచించారు.మ్యాథ్స్ విభాగంలో యం.డి. గౌస్ మొహినుద్దిన్, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, జి. జోయల్ డెవిస్, 5వ తరగతి, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, డి. చంద్రహాస్, 6వ తరగతి, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, యన్. శ్రీహర్షిని, 7వ తరగతి,, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, యన్. సాధ్విక్. 7వ తరగతి, కాంస్యపతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, ఎ. అతర్వ, 7వ తరగతి, రజత పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, ఎ. గౌతమి, 7వ తరగతి, రజత పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, పి. శృతిసాగర్, 8వ తరగతి, కాంస్య వ్రతం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, జి. సాయి సంహిత, 8వ తరగతి, బంగారు పతకం.... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, తదితరుల విద్యార్థులు వివిధ పతకాలను కైవసం చేసుకున్నారు.వ్యాస రచన విభాగంలో యన్.రిషంత రెడ్డి, 5వ తరగతి, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్, చేతన్ శ్రీ హేమంత్, 10వ తరగతి, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్ సాధించారు.డ్రాయింగ్ విభాగంలో యన్. విష్ణుచరన్, 6వ తరగతి, బంగారు పతకం, కె. లాస్యశ్రీ, 7వ తరగతి, బంగారు పతకం... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సెన్స్ ... ఎ. శ్రీసహస్ర, 8వ తరగతి, బంగారు పతకం ... సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ సాధించారు. విజేతలందరికి పుష్పగుచ్చాలను అందచేసి భవిష్యత్తులో మరిన్ని సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆరెస్, బీజేపీ చేతగానితనంతో వేములవాడ అభివృద్ధిలో వెనుకబడింది

## - కాంగ్రెస్ వచ్చాక బడ్జెట్ లో రూ.50 కోట్లు - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది. శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూగత పదేళ్లుగా బీజేపీ, బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు వేములవాడ రాజన్న ఆలయానికి ఎన్ని నిధులు తెచ్చారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలేదు, ఎలా ప్రభుత్వ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారని మండిపడ్డారు ప్రజలు ఆశీర్వాదం చేసి ఎన్నుకున్నారు. 2024-25 లో బడ్జెట్ లో రాజన్న ఆలయానికి 50 కోట్లు పెట్టించామని, బీజేపీ, బి ఆర్ ఎస్ నాయకులు ఎం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం రాజన్న ఆలయా నికి ఎం చేసిందని, దేశ ప్రధాని హోదాలో నరేంద్రమోడీ వచ్చి ఏం ప్రకటన చేయలేదని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధినీ విస్మరించారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోదాలో విటిడి ఏ పై మీటింగ్ పెట్టాదని, ఏడాది కాకముందే రాజన్న ఆలయ అభివృద్ధి కోసం 50 కోట్లు బడ్జెట్ లో పెట్టాం అన్నారు.బీజేపీ నాయకులు బేషరతుగా మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం చేయాలని సూచించారు.గత మాజీ ఎమ్మె ల్యే సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని, ఏటా 100 కోట్లు బడ్జెట్ లో పెడుతా అని చెప్పినా కెసిఆర్ మోసం చేశారన్నారు.నేను మా మంత్రుల సహకారంతో 50 కోట్లు పెట్టించానని, బీజేపీ నాయకులు రాజకీయం కోసం మాత్రమే ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసారని, ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని అన్నా రు. రైతాంగానికి ఆదుకోవాలని ఎల్లంపల్లి రెండవ దశ నిర్మాణం కోసం నిధులు వెచ్చించామని, హంగు ఆర్భాటాలు మేము ి ందని, ముంపు గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ దిష్టి బొమ్మ దహన ం నాటకాలను ప్రజలు మీరు గమనించాలని కోరారు.గత బిఆర్ఎస్ ఎంఎల్ఏ చేతగాని తనంతో వేములవాడ నియోజక వర్గం అభివృద్ధి విషయంలో వెనక బడి పోయిందని, నేను కింది నుండి వచ్చిన వాడిని, అర్థం చేసుకోవాలని, అందరికీ గౌరవం ఇస్తే వాళ్ళు బుద్ధి చూపిస్తున్నారని అన్నారు.నేను సేవకుడిగా ఉంటాను, సేవ చేస్తాను, ఎస్సి వర్గీకరణపై తీర్పు ను స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- మండల పరిషత్ ప్రత్యేకాధికారి డా.బి.శంకర్.**

**సూర్య జూలపల్లి**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి డా.శంకర్ అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై ఎంపీడీవో పద్మజ,ఎంపిఓ అనిల్ రెడ్డిలతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా గ్రామాలు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.ఆగస్టు 5న మండలంలోని అన్ని గ్రామాలలో,ప్రతి వార్డులో స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, ఆగస్టు7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం,గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన,వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రైడే,ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.అన్ని ప్రభుత్వ సంస్థలను పరిశుభ్రంగా ఉంచి మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు.ప్లాస్టిక్ వాడకం తగ్గించుకుంటూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు .డెంగు,మలేరియా జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మన గ్రామాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం %-% పచ్చ దనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అవలు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు,ఏపీవో,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీలు,ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సును పెంచే భాండాగారమే గ్రంథాలయం

**సూర్య సిరిసిల్ల టౌన్**

విద్యార్థుల ప్రయోజనం కోసం పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను బి ఎన్ రావు ట్రస్ట్ ఫౌండేషన్ డాక్టర్ బి.యన్ రావు శనివారం రోజున సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ సంస్థకు అందించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శంకరయ్య,ట్రస్టు అధ్యక్షుడు బి.ఎన్.రావు మాట్లాడుతూ తాను గ్రంథాలయ సంస్థ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని యువత పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న క్రమంలో వారికి ఉపయోగపడేలా ట్రస్ట్ ద్వారా స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే కరీంనగర్, ఆసిఫాబాద్ వంటి జిల్లా లోని గ్రంథాలయాలకు స్టడీ మెటీరియల్స్ అందించినట్లు తెలిపారు.విద్యార్థుల మేధస్సును పెంచే భాండాగారమే ఒక్క గ్రంథాలయమని పేర్కొన్నారు.నిరుద్యోగ యువతకు అన్ని పోటీ పరీక్షలకు కావలసిన శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పత్తిపాక పద్మ,గుండ్ల పల్లి నీరజ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా అధికారులు

**సూర్య వేములవాడ**



వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా సూపరిండెంట్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి వసంత్ కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అందిస్తున్న సేవల గురించి అడిగి తీసుకున్నారు. అలాగే జిల్లా సూపరిండెంట్ అయిన పెంచలయ్య పలు విభాగాలను సందర్శించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారైన వసంత్ కుమార్ ఆసుపత్రిలో ఉన్న పాలేటివ్ కేర్, డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సెంటర్ సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అధికారులకు ఆస్పత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ చారి పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిని, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వెంకటరమణ, కార్యనిర్వాహక అధికారి నాగభూషణం, ఆఫీస్ సూపర్ ఇండెంట్ నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకోవద్దు

**- ఎస్సై శేఖర్ రెడ్డి**

**సూర్య కోనరావుపేట**



ఆటో డ్రైవర్లు నియమనిబంధనలు పాటించాలని,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఎస్సై శేఖర్ రెడ్డి అన్నారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్లో శనివారం ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లు తమ వాహనాల్లో పరిమితి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఓవర్ లోడ్ తోఓవర్ స్పీడ్ తదితర కారణాల వల్లనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి,రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని పెంతల అభిజ్ఞ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి, క్రీడా పాఠశాలకు ఎంపికైంది. 2024–25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం నిర్వహించిన వివిధ పోటీల్లో ఆమె మండల, జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచింది. ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో 7 అంశాల్లో ప్రథమంగా నిలిచి, ఆదిలాబాద్ జిల్లాలోని క్రీడా పాఠశాలకు కేటాయించబడింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. చదువుతోపాటు ఆటల్లో రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలకు ఎంపిక కాబడిన అభిజ్ఞను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్, కె. శ్రీవాణి, పాఠశాల చైర్మన్ స్వరూప, అమ్మాయి తండ్రి పెంతల రమేష్, మాజీ సర్పంచ్ కొంకటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి కదురు మానస సతీష్, గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ... ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలకు రెగ్యులర్ సిలబస్ తో పాటు క్రీడా పాఠశాల, నవోదయ, గురుకుల, ఆదర్శ, సైనిక్ స్కూళ్ల ప్రవేశ పరీక్ష కోసం అదనపు సమయం కేటాయించి, ప్రిపేర్ చేస్తున్నామన్నారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు వెంటనే తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు.

## మనస్సుంటేనే అవయవాలు దానం చేయడానికి అవకాశం ఉంటుంది

**సూర్య, సెంటినరీ కాలనీ**



మనస్సుంటేనే అవయవాలు దానం చేయడానికి అవకాశం ఉంటుందని, మరణానంతరం మట్టిలో కలిసిపోయే అవయవాలు దానం చేసి మరొకరికి పునర్జన్మ ఇవ్వాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అన్నారు. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశంలో అవయవాలు లేక అనేక మంది ఇబ్బంది పడుతున్నారని, మరణానంతరం దానం చేయడం వల్ల పునర్జన్మ ఇచ్చిన వారవుతారన్నారు. దీనిపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సింగరేణి సంస్థ ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ అధికారి, సదాశయ ఫౌండేషన్ సలహాదారు నూక రమేష్ నేత్రదానం పై అవగాహన కల్పించారు. ఒకరి కళ్ళతో మరో ఇద్దరికి చూపును ఇవ్వ వచ్చు అన్నారు. లింగమూర్తి అవయవాల దానం పై వివరించారు. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అవయవాలు దానం చేసేందుకు ముందుకు రాగా వీరికి డోనర్ కార్డులు ఇచ్చారు. కార్యక్రమంలో 8వ కాలనీ పట్టణాధ్యక్షుడు వి.అనంతరాములు, సభ్యులు ముత్యాల బాలయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ పాఠశాలలో ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి పట్టణంలోని సెయింట్ జార్జ్ సి.బి.ఎస్.ఈ ఇంటర్నేషనల్ పాఠశాలలో ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థిని ,విద్యార్థులు ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్రెండ్షిప్ బ్యాండ్ లతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ప్రతి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు స్నేహితుల దినోత్సవం యొక్క ఉద్దేశాన్ని తెలియజేస్తున్నామని ఒకరికి ,ఒకరు స్నేహితులుగా కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై కరీంనగర్ టౌన్ ఏసీపీకి బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ టౌన్**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారదాసు వసంతరావు ఆధ్వర్యంలో కరీంనగర్ టౌన్ ఏసీపీకి కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వసంత రావు మాట్లాడుతూ నిన్న అసెంబ్లీ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి అసభ్య పద జాలంతో మాట్లాడినందుకు , అదే విధంగా దానం నాగేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను మిమ్మల్ని బయట తిరుగనీయమని హెచ్చరించినందున ... బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలమైన మాకు వారి మాటల వల్ల భయాందోళన కలుగుచున్నవి. కావున బెదిరింపు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టా రీత్యా చర్యలు తీసుకోగలరని, కరీంనగర్ టౌన్ ఏసిపి కార్యాలయంలో కంప్లైంట్ చేయడం జరిగింది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నారదాసు వసంతరావు తో పాటు, బిఆర్ఎస్వి నగర అధ్యక్షులు బొంకూరి మోహన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ యువజన విభాగం ప్రతినిదులు వొడ్నాల రాజు , బిఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్ , టిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ యువజన నాయకులు డి.మదు పటేల్ ,అన్వేష్, సాయికుమార్, శశాంక్, కృష్ణ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## రేని డే సెలబ్రేషన్స్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం రేనీ డే సెలబ్రేషన్స్ జరిపారు. పాఠశాల ప్రాంగణం అంతా గొడుగులు ఇంద్ర ధనస్సు కృత్రిమ మేఘాలు తయారు చేసి అందంగా అలంకరించారు. ప్రి ప్రైమరీ చిన్నారులందరు రంగురంగుల గొడుగులు రైన్ కోట్ లు ధరించి అందరిని అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి వర్షాల వల్ల కలిగే ఉపయోగాలు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులు వాటి నివారణ తినవలసిన ఆహార పదార్థాల గురించి అందరికీ చక్కగా వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కృత్రిమ వర్షం కురిపించారు చిన్నారులందరు గొడుగులు పట్టుకుని వర్షంలో ఆడుతూ పాడుతూ డాన్సులు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రియమైన చిన్నారులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంపై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో గంగయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాల ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలువ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం వలన ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని అన్నారు . ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఫీవర్ సర్వే చేయాలని అన్నారు. రోడ్ల ప్రక్కకు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీవో ఫయాజ్ అలీ, ఏ పీవో రమేష్ బాబు, ఏ పీఎం సంపత్, దివ్య పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, హెల్త్ డిపార్ట్మెంట్ వాళ్లు, ఐకెపి నుండి సీసీలు, వివోలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

## - మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్



సూర్య జగిత్యాల

తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం 36వార్డు లో అంగన్‌వాడీ కేంద్రంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. ప్రసవం జరిగిన జరిగిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ మధు కుమార్,సూపర్ వైజర్ కవిత అంగని వాడి టీచర్లు సంధ్య, ఏ ఎన్ ఎం సునంద, అంగన్ వాడి టీచర్లు జ్యోత్స్న ,సౌజన్య, , గాయత్రి, సంధ్యారాణి, సుజాత, , భగవత్గీత, అరుణకుమారి,పవిత్ర, స్థానికులు,తల్లులు పాల్గొన్నారు.

### పాఠశాలకు పూర్వ విద్యార్థుల సామాగ్రి వితరణ

సూర్య జగిత్యాల

సారంగాపూర్ మండలం లో లక్ష్మీదేవి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో 2011-12 సంవత్సరం 8వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు ప్లంబింగ్ సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కు శనివారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు. అలాగే ధర్మ నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి లక్ష్మీదేపల్లి గ్రామానికి చెందిన సంభ బీరయ్య తన వంతుగా 5000 రూపాయల నగదును బంజారా సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య రవి నాయక్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాంపర్తి రంజిత్, గొల్లపల్లి రాకేష్, సంబ బీరయ్య, భూక్య ప్రభాకర్, భూక్య గంగాధర్, లవుడ్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళుతున్న సబ్ రిజిస్టార్ కు సన్మానం

సూర్య జగిత్యాల

జగిత్యాల సబ్ రిజిస్టార్ కిషన్ నాయక్ ను శనివారం జగిత్యాల డాక్యుమెంట్ రైటర్లు, పలువురు వెండర్లు పూల బొకే అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఇటీవల బదిలీల్లో భాగంగా ఆయన భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ గా బదిలీ కాగా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ విధుల్లో చేరిన నాటి నుంచి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రమేశ్, పుప్పాల అశోక్, మోహన్ రావ్ కడలి, రాజా శేఖర్, ఇర్ఫాన్,రిజ్వాన్, రవి, రాజారామ్, భోగ శ్రీను, దిండిగాల శ్రీనివాస్, జనార్దన్, శంకర్, రషీద్, ముజఫర్,స్టాంప్ వెండార్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

### ఖరీఫ్ పంట సాగుకు ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి

**ప్రభుత్వానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వినతి**

సూర్య జగిత్యాల



ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసే ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నీటి మట్టం దాదాపు 45 టి ఎం సీ లకు చేరుకుంటున్న నేపథ్యంలో ఎల్ ఎం డీ ఎగువ భాగానికి జగిత్యాల జిల్లా రైతులకు ఖరీఫ్ పంట సాగుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ పై రైతులు ఆధారపడి లక్షలాది ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారని,ఎస్ ఆర్ ఎస్ పి ఆయకట్టు సాగుకు నీరు విడుదల చేసెందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ కోరారు.

### బిడ్డ పుట్టిన వెంటనే ముర్రిపాలు తాగించాలి

సూర్య -కోరుట్ల

బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రి పాలు తాగించాలని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ అన్నారు. శనివారం 16వ వార్డులో గల అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు అలాగే ఆరు నెలల వరకు ఉన్న బిడ్డలకు తల్లిపాలను మాత్రమే పట్టించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రభ, రత్న, స్వప్న, అరుణ, విజయ ,పుష్పలత, స్వర్ణలత తో పాటు ఆయాలు పాల్గొన్నారు.

### పంచాయతీ రాజ్ ఎఈగా పోతరాజు రాజు

సూర్య ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన పోతరాజు రాజు పంచాయతీ రాజ్ శాఖలో ఎఈ గా ఉద్యోగం సాధించాడు. 2022 నోటిఫికేషన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జాబ్ మేళాలో 2023 లో సంబంధిత పరీక్షలు రాయగా 2024 అగష్టు 02 శుక్రవారం వచ్చిన వచ్చిన జాబితాలో రాజు కు ఎఈ ఎంపికైయ్యాడు.రాజు ఎఈ ఎంపిక కవడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

### వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు

సూర్య జగిత్యాల



తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఆర్డీవో అదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు.జగిత్యాల గోవింద్ పల్లేకు చెందిన ముల్లె నారాయణ ,జగిత్యాల పట్టణముకు చెందిన బొక్కు సత్యనారాయణ,వివిధ గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను, కూతుర్లను, కొడళ్లను,అల్లుళ్ళను ,విచారించారు. వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారిపై 2007 సంరక్షణ చట్టం సెక్షన్ 24 ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే హెచ్చరించారు.ఈ విచారణలో సీనియర్ సిటిజెన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య ,సెక్షన్ సహాయకులు నర్మద,తదితరులున్నారు.

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన సురేందర్ రెడ్డి

సూర్య, వీణవంక:



యువజన కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో వీణవంక మండల అధ్యక్ష పదవికి నర్సింగాపూర్ గ్రామానికి చెందిన శీలం సురేందర్ రెడ్డి నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా తనను ఆశీర్వదించాలని, ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### సమాజ హితాన్ని కోరేది స్నేహం ఒక్కటే.

**:విశ్వశాంతి లో ముందస్తు స్నేహితుల దినోత్సవం.**

సూర్య,రాయికల్



స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల.. స్నేహమేరా జీవితానికి నీడ నిచ్చే మల్లేరా.. ఆపదలోను, ఆప్యాయతలోనూ అడుగడుగునా అండ నిలిచేది స్నేహం ఒకటే,ఆస్తి పాస్తులు ఎన్ని వున్నా స్నేహం ఒకటే మిన్నరా..అంటూ రాయికల్ పట్టణంలోని స్థానిక విశ్వశాంతి పాఠశాలలో విద్యార్థులు ముందస్తు స్నేహితుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు స్నేహబంధం ముందు ఏ కులమతం అడ్డు లేదనీ,స్నేహం ఒకటే మేలంటు, అన్నిటిలోన తోడు నీడగా సోదర భావం తో అండగా ఉంటానని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ సమాజంలో,బంధుత్వంలో స్నేహానికి గొప్ప విలువ ఉన్నదని,మన మంచి కోరే స్నేహం మనల్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అండగా ఉంటుందని,అలాగే చెడు వ్యసనాలకు బానిసైన స్నేహం వ్యక్తిని సమాజంలో అవినీతిపరుడుగా,దేశద్రోహిగా తయారయ్యేలా చేస్తుందని, విద్యార్థులు చెడు స్నేహాన్ని వదిలిపెట్టి,మంచి స్నేహాన్ని ఆస్వాదించి ఒకరికొకరు అండగా నిలిచి సమాజానికి, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత,విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు రంజిత్ ,మహేష్ సంజన ,శృతి ,మనీషా పాల్గొన్నారు.

### డిగ్రీఫలితాలలో రామకృష్ణవిద్యార్థుల విజయకేతనం

సూర్య -కోరుట్ల



శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ రెండు, నాలుగు, ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కోరుట్ల రామకృష్ణ డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ లోనే మొదటి ర్యాంక్ సాధించి విజయకేతనం ఎగురవేశారు.సల్వానాజ్ బీకాం రెండవ సెమిస్టర్ లో 9.78 జీపీఏ సాధించి టాపర్ గా నిలిచింది. కోరుట్ల పావని బీఎస్సీ స్టాటిస్టిక్స్ ఆరవ సెమిస్టర్ లో 9.14 సిజిపిఏ, చింతకింది హర్షిని 9.06 సిజిపిఏ, వల్లెం మాధురి 9.03 సిజిపిఏ, బెజ్జారపు వైష్ణవి బీఎస్సీ ఎంపీసీఎస్ ఆరవ సెమిస్టర్ లో8.95 సిజిపిఏ రాజ్ పురోహిత్ నికిత బీకాం నాలుగవ సెమిస్టర్ లో 8.97 జిపిఏ, బండి భవాని 8.77 జిపిఏ, నడిగట్ల రుచిత బీకాం ఆరవ సెమిస్టర్ లో 8.75 సిజిపిఏ, చుక్కల స్నేహిత బీకాం రెండవ సెమిస్టర్ లో 8.72 జిపిఏ, గొల్లపెల్లి భావన బీఎస్సీ బిజెడ్ సి నాల్గవ సెమిస్టర్ లో 8.81 జిపిఏ, కొండూరి పూజ బీఎస్సీ ఎంపీసీఎస్ నాలుగవ సెమిస్టర్ లో 8.82 జిపిఏ, దుంపెట వర్షిని బిఎస్సి స్టాటిస్టిక్స్ రెండవ సెమిస్టర్ లో 8.85 జీపీఏ, పెద్ది గారి గౌతమి బిఎస్సి బి జెడ్ సి ఆరవ సెమిస్టర్ లో 8.9 సిజిపిఏ ,బత్తుల ప్రతిభ బీఎస్సీ బి జెడ్ సి రెండవ సెమిస్టర్ లో 8.82 జిపిఏ, గుద్దేటి రణధీర్ బీఎస్సీ స్టాటిస్టిక్స్ నాలుగవ సెమిస్టర్ లో 8.76 జిపిఏ సాధించి అత్యుత్తమ ఫలితాలతో విజయ కేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్,అధ్యాపక బృందం అభినందించారు.

### వనంలో కోతులు ఉండాలి, జనంలో ప్రకృతి పరిరక్షణ జరుగాలి.

**-:ప్రెస్ క్లబ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వాసరి రవి,కడ కుంట్ల జగదీశ్వర్.**

సూర్య,రాయికల్



రాయికల్ మండలంలోని ప్రజా చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకుదోహదం చేస్తూ కోతులు జనంలోకి వస్తు,ఆకలి తో అలమటిస్తు,అడవిలో ఉండాల్సిన జంతువులు జనంలోకి రావడంతో వాటితోపాటు ప్రజలు ఇబ్బందుల పాలు అవుతున్నారని,వనలోకి కోతులు వెళ్లాలని పండ్ల మొక్కల సీడ్ బాల్ కార్యక్రమం చేపట్టారు.కాగా కాశ్మీర్ ఆపిల్,అల్ల నేరేడు,తైవాన్ జామ,బత్తాయి,సపోటా తదితర పండ్ల మొక్కల విత్తనాలతో పిడకలు,కొబ్బరి పీచు,మట్టి మిశ్రమాలు కలిపి సీడ్ బాల్స్ ని తయారు చేయగా,వాటిని కట్కా పూర్,తాట్లవాయి పరిధిలో గల వెన్ను ముద్దల గండి,అటవీ ప్రాంతంలో వెదజల్లే కార్యక్రమం చేపట్టారు.ఇట్టి సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడ కుంట్ల జగదీశ్వర్ మాట్లాడుతూ కోతుల మరియు ఇతర జంతు జీవజాలం వనంలో పండ్లు దొరకక ఆకలితో అలమటిస్తూ,జన వాసాల గృహాలకు,రైతుల పంటలపై దాడులు చేస్తూ రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తున్న సందర్భంగా అవి ఆకలితో అలమటిస్తుండడం చూసి ఆవేదన కలిగిందని,అతి తక్కువ సమయంలో పెరిగి పండ్లు ఇచ్చే పండ్ల మొక్కల విత్తనాలను ప్రముఖ విత్తనాలను తెప్పించి వాటితో సీడ్ బాల్స్ ను తయారు చేసి అడవిలో గుట్ట పై వెదజల్లుతూ చేపట్టిన కార్యక్రమం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట సాయికుమార్, ఇమ్మడి విజయ్ కుమార్, యాచమనేనీ కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు

### ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించాలి

**-కలెక్టర్ కు రుద్రవరం మాజీ ఎంపీటీసీ తునికీ లక్ష్మి మల్లయ్య వినతి**

సూర్య వేములవాడ:

ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించాలని కలెక్టర్ కు రుద్రవరం మాజీ ఎంపీ టీసీ తునికీ లక్ష్మి మల్లయ్య శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు శనివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్ర వరం తో పాటు ముంపు గ్రామాల ప్రజలు ఉపాధి కోసం ఇతర గ్రామా లకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రాణా లను సైతం కోల్పోయారని, ఉన్న ఊరిలో ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి చూపించాలని కోరుతూ గత కొద్ది రోజుల క్రితం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి ముంపు గ్రామాల ప్రజలు తమ సొంత ఊరిలోనే ఉపాధి హామీ పనులు చేసుకునేలా అవకాశం కల్పించారు. దీనికి సంబంధించిన అధికారులకు ఆదేశించారు.

## అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించడానికి ఫెలోషిప్ కు ఎంపికైన మండల వాసి

**సూర్య, వీణవంక:(**



కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన సంపత్‌రెడ్డి - రమా దంపతుల కుమార్తె పావని. బి.ఎస్సి (హార్టికల్చర్) కోర్సును కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుండి పూర్తి చేసింది. అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించడానికి (మాస్టర్స్) తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రతిభావంతులైన విద్యార్థులను ఫెలోషిప్ తో ఎంపిక చేసి అన్ని ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలోని ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీల నుండి 2023 - 24, 2024 - 25, 2025 - 26 సంవత్సరాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు అంబర్న్ యూనివర్సిటీ, అలబామా స్టేట్, అమెరికాలో ఉన్నత విద్య (మాస్టర్స్) చదవాలని భావించే విద్యార్థులను ఒక్కో యూనివర్సిటీ నుండి బ్యాచ్ కు ఇద్దరు విద్యార్థుల చొప్పున నలుగురు విద్యార్థులను పైలట్ పద్ధతిలో ఈ ఫెలోషిప్‌కు ఎంపిక చేసిన విద్యార్థుల, వారి తల్లితండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి మంత్రి కి, ముఖ్యమంత్రి కి కృతజతలు తెలిపారు. ఈ ఫెలోషిప్ కు ఎంపికయిన విద్యార్థులకు అయ్యే ఖర్చు ను కూడా ప్రభుత్వమే భరిస్తుందని, ఒక్కో విద్యార్థికి రెండు సంవత్సరాలకు గాను రూ. 55.50 లక్షల చొప్పున మొత్తం నలుగురు విద్యార్థులకు రెండు సంవత్సరాల కాలానికి రూ. 2.22 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**ప్రధాని నరేంద్ర మోడీ,మంద కృష్ణ మాదిగ లకు కృతజ్ఞతలు.**

**పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జిలుకర రమేష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎస్సీ ఉప కులాలను ఏబీసీడీలుగా వర్గీకరించాలని గత 30 ఏళ్ల ఉద్యమ లక్ష్యం సుప్రీం కోర్టు తీర్పుతో నెరవేరిందని సీనియర్ జర్నలిస్టు,పెద్దపల్లి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు జిలుకర రమేష్ సంతోషం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణ కొరకు సుప్రీంకోర్టులో ఏడుగురి జడ్జిలతో కూడిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పు ఇవ్వడంపై రమేష్ హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాలుగు దశాబ్దాల పోరాట చరిత్ర ఫలించింది అన్నారు. కుట్రపూరితంగా,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాన్ని అనేకమంది చీల్చిన చివరికి మంద కృష్ణ మాదిగనే విజయం సాధించారన్నారు, దేశంలో దళిత జాతి మంద కృష్ణ మాదిగను చిరస్థాయిగా గుర్తుంచుకుంటుందన్నారు,ఏబిసిడి వర్గీకరణలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం పట్ల ఆయనకు మాదిగ జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు,ఎస్సీ ఎస్టీలకు సమన్యాయం జరగాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కృషి అమోఘం అన్నారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి విద్యా,ఉద్యోగ రంగాలలో సమన్యాయాన్ని పాటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## తీగల గుట్టపల్లిలో పారిశుద్ధ్య పనులపై ఫోకస్ పెట్టిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ నగరపాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ శనివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలో పారిశుధ్య పనుల పై ఫొటోస్ పెట్టారు. డివిజన్లోని పలు కాలనీలో మున్సిపల్ కార్మికులతో మురికి కాలువలను శుభ్రం చేయించారు. ప్రజలు క్రిమి కీటకాలు , దోమల బారిన పడకుండా బ్లీచింగ్, క్రిమిసంహారక రసాయనా ల ను , ఆయిల్ బాల్స్ ను వేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో డివిజన్లోని పలు ప్రాంతాల్లో మురికి నీరు నిలిచిందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని ఉద్దేశంతో

## 05 వ తేదీ నుంచి స్వచ్ఛదనం....పచ్చదనం కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 05 వ తేదీ నుంచి 09 వ తేదీ వరకు స్వచ్ఛదనం....పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో బి.శైలజ రాణి అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్స్ మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. మొదటి రోజు మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించి, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను వేరు వేరు ట్రాక్టర్ కు అందజేసి కంపోస్టు షెడ్ లో ఎరువు తయారీ గురించి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, శ్రమదానం కార్యక్రమం నిర్వహించడం, స్కూల్స్ మరియు అంగన్ వాడి సెంటర్ లలో కిచెన్ గార్డెన్ పెంపకం మరియు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. 2వ రోజు త్రాగు నీరు మరియు వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాలు, 3వ రోజు ప్రభుత్వ సంస్థలు, ప్రజా స్థలాలను శుభ్ర పరచడం, కమ్యూనిటీ సోక్ పిట్ ల నిర్మాణం, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టుట, 4వ రోజు డెంగ్యూ మరియు మలేరియా పై ఆశ కార్యకర్తలు మరియు ఎస్ హెచ్ జి మహిళలు ప్రచారాన్ని నిర్వహించుట, కుక్కల బెడద పై దృష్టి, 5వ రోజు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించడం తో , వాడేసిన టీ కప్పులు, బూట్లు, సీసాలు వంటి వస్తువులను తొలగించడం శిథిలమైన భవనాలు గోడల తొలగింపు వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ, వెటర్నరీ డాక్టర్, మరియు ఇరిగేషన్ ఏఈ పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టుకు నిధులు మంజూరుపై రామంచలో సంబరాలు...

**సూర్య చిగురు మామిడి**



గౌరవెల్లి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయడంతో మండలంలోని రామంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలభిషేకంచేశారు. రామంచ చౌరస్తాలో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి స్వీట్స్ ను పంపిణీ చేశారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన గౌరవెల్లి ప్రాజెక్టుకు పనులు పూర్తిచేసేందుకు ఎనిమిది నెలల్లోనే నిధులు కేటాయింపుకు కృషిచేసిన రాష్ట్ర మంత్రివర్గం కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా వంటకాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు పట్టుబట్టి 437కోట్లు మంజూరు చేయించారని సంతోషం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి రైతులకు రుణమాఫీ చేస్తుందని,గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించి పంటలను సస్యశ్యామలం చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రామంచ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దొబ్బల బిక్షపతి,మండల సీనియర్ నాయకులు దొబ్బల తిరుపతి,కాతా తిరుపతి,వర్గాల ఐలయ్య,గుంటి ఎల్లయ్య,దాసరి సాంబయ్య,ముంజ మల్లేశం,కొండ కనకయ్య,పోచయ్య,తుంగ సది, చెరుకు శీను,తదితరులు పాల్గొన్నారు.

## 5 వ తేదీ నుండి స్వచ్ఛదనం - పచ్చదనం

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలో పచ్చదనం పెంచడం కోసం ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు పట్టణ ప్రాంతాలను శుభ్రపరిచి, మొక్కల పెంపకాన్ని వార్డు స్థాయిలో చేపట్టి నిర్వహించుటకు ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం హుజురాబాద్ పట్టణములోని 30 వార్డులలో వార్డు స్థాయిలో స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, దీనికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వయనాడ్ వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**-సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**

**సూర్య కరీంనగర్ టౌన్**



కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో వరద బీభత్సవానికి ప్రాణాలు కోల్పోయిన 308 మంది బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు.శనివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితులకు అండగా టవర్ సర్కిల్, ప్రకాశం గంజ్ ప్రాంతాలలో షాపు,షాపు తిరుగుతూ విరాళాలు సేకరించడం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ ప్రకృతి విలయతాండం చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని, ప్రాణాలు కోల్పోయి, సంకట స్థితిలో ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వ0 రాష్ట్రాలపైకి తోసి వేసి శవరాజకీయాలు చేయడం తగదని అన్నారు. సిపిఎం సేకరించిన విరాళాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపిస్తామని తెలిపారు. ప్రజలు స్పందించడం చూసి అయిన కేంద్ర ప్రభుత్వం తక్షణమే వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, నాయకులు కోనేటి నాగమణి, నగర కమిటీ సభ్యులు పున్నం రవి,కొంపల్లి సాగర్,గాజుల కనకరాజు,దుర్గం బోగేష్,రోజా రాణి,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో గాయత్రి డిగ్రీ , పీజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



శాతవాహన యూనివర్సిటీ శుక్రవారం ప్రకటించిన రెండవ ,నాల్గవ, ఆరవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల పెద్దపల్లి, విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బీఎస్సీ బీకాం విభాగంలో పి. గాయత్రి 9.54, సుల్తానా 9.36 ,కూన పల్లవి 9.32 ,బి.శాలిని 9.29 ,ఆర్. కావ్య 9.23, పి .సంతోషిని 9.22 ,ఏ మేఘన 9.14, ఎన్. శృతిహాసిని 9.05, జి.పూజ 9.0 ,సమీనా 9.0 మార్కులు సాధించారు. 8.0 జిపిఏ పైన 121 విద్యార్థులు సాధించారు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు లెక్చరర్లు అభినందించారు.

## బొమ్మకల్ లో మొక్కలు నాటిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్

**సూర్య కొత్తపల్లి ,**



కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామం సిటిజన్ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో రోహియల్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ బొమ్మకల్ ఎంపీటీసీ పాషా బాయ్ సిటిజన్ కాలనీ మాజీ వార్డు సభ్యులు వాజిద్ అలీ ఖాన్ ఖాదర్ భాయ్ ఇర్ఫాన్ అలీముద్దీన్ షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.